RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | మంగళవారం, మే 5, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 27 | పేజీలు: 8 | వెల : రూ.1



**బెంగాల్‌లో మమత శకానికి ముగింపు..**

**12 ఏళ్లనాటి శపథం నెరవేర్చుకున్న అమిత్ షా!**

బెంగాల్ గడ్డపై కాషాయ జెండా ఎగరేసిన అమిత్ షా!

'ఎవరీ అమిత్ షా?' అన్న మమతకు ఫలితాలతో సమాధానం!

పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ చారిత్రక విజయం!

దశాబ్దాల పోరాటం.. బెంగాల్‌లో టీఎంసీని గద్దెదించిన బీజేపీ!



## హిమంత్‌శర్మ మ్యాజిక్

### ::: హ్యాట్రిక్ కొట్టిన కమలం

గౌహాతి, మే 4 అస్సాం అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ కూటమి సాధించిన హ్యాట్రిక్ విజయం ఆ రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖించింది. వ్యతిరేక పవనాలను తట్టుకుని, వరుసగా మూడోసారి అధికారాన్ని నిలబెట్టుకోవడం వెనుక బలమైన వ్యూహాలు, అభివృద్ధి మంత్రం పనిచేశాయని స్పష్టమవుతోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నాయకత్వంపై ప్రజలు ఉంచిన అచంచల విశ్వాసం ఈ భారీ విజయానికి ప్రధాన కారణం.అస్సాం రాజకీయాల్లో హిమంత బిశ్వ శర్మ ఇప్పుడు తిరుగులేని నాయకుడిగా అవతరించారు. గత ఐదేళ్లలో ఆయన అమలు చేసిన పాలనా సంస్కరణలు, సాహసోపేతమైన నిర్ణయాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా శాంతి భద్రతల పరిరక్షణ, చొరబాట్లపై కఠిన వైఖరి , హిందూత్వ ఎజెండాను అభివృద్ధికి జోడించడంలో ఆయన సఫలమయ్యారు. జలుక్బరి వంటి నియోజకవర్గాల్లో ఆయన సాధించిన మెజారిటీయే ఆయన ప్రజాదరణకు నిదర్శనం.బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అరుణోదోయ్ వంటి మహిళా కేంద్రీకృత పథకాలు క్షేత్రస్థాయిలో అద్భుతమైన ఫలితాలను ఇచ్చాయి. నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమ చేయడం , రేషన్ కార్డులు, ఉచిత బియ్యం వంటి పథకాలు గ్రామీణ, పేద ఓటర్లను బీజేపీకి

(మిగతా 2వ పేజీలో)

# సౌత్‌లో కాంగ్రెస్‌కు మరో స్టేట్

### ఊపిరి పిల్చుకున్న ఓల్డ్ పార్టీ



తిరువనవంతపురం, మే 4 : కేరళ రాజకీయ చరిత్రలో ఒక సుదీర్ఘ అధ్యాయం ముగిసింది. దశాబ్ద కాలంగా సాగిన ఎల్‌డీఎఫ్ పాలనకు స్వస్తి పలుకుతూ, కేరళ ఓటర్లు మళ్లీ యూడీఎఫ్ వైపు మొగ్గు చూపారు. "ప్రతి ఐదేళ్లకు ఒకసారి మార్పు" అనే కేరళ సంప్రదాయాన్ని గత ఎన్నికల్లో చెరిపివేసి చరిత్ర సృష్టించిన పినరయి విజయన్, ఈసారి మాత్రం ప్రజల తీర్పు ముందు తలవంచక తప్పలేదు. ముఖ్యమంత్రి పినరయి విజయన్ శైలి మొదటి నుంచీ నియంతృత్వ ధోరణితో సాగుతుందనే విమర్శలు ఉన్నాయి. పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ఆయన మాటే శాసనం కావడంపై ప్రజల్లో అసహనం పెరిగింది. ముఖ్యంగా గత రెండేళ్లుగా ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణలు, ఆయన కార్యాలయం చుట్టూ తిరిగిన వివాదాలు ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీశాయి. కెప్టెన్ అని అభిమానులు పిలుచుకునే విజయన్, ఈసారి ప్రజలకు అందుబాటులో లేని నేత గా మారిపోవడం ఎల్‌డీఎఫ్ పతనానికి ప్రధాన కారణమైంది.కేరళ ఆర్థిక పరిస్థితి గతేడాది కాలంగా అత్యంత దారుణంగా తయారైంది. ప్రభుత్వ ఉద్యోగుల జీతాల చెల్లింపుల్లో జాప్యం, సామాజిక పెన్షన్ల నిలిపివేత సామాన్య ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించాయి. దీనికి తోడు కరువన్నూర్ కోపరేటివ్ బ్యాంక్ కుంభకోణం వంటి అంశాలు కమ్యూనిస్టు పార్టీ క్షేత్రస్థాయి క్యాడర్‌ను కూడా ఆత్మరక్షణలో పడేశాయి. సామాన్యుడి సొమ్ముకు భద్రత లేదనే భావన ఓటర్లను యూడీఎఫ్ వైపు మళ్లించింది.

**యూడీఎఫ్ సమష్టి నాయకత్వం - సతీశన్ ఎఫెక్ట్**

కాంగ్రెస్ పార్టీ గతంలోలా కాకుండా ఈసారి చాలా ఐక్యంగా పోరాడింది. ప్రతిపక్ష నేత వీడీ సతీశన్, కేరళ పీసీసీ అధ్యక్షుడు కె. సుధాకరన్ ద్వయం ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో సఫలమయ్యారు. ముఖ్యంగా వీడీ సతీశన్ అసెంబ్లీలోనూ, బయటా ఒక గంభీరమైన ప్రత్యామ్నాయ నేతగా తనను తాను మలుచుకున్నారు. ఉమెన్ చాందీ లేని లోటును అనుభవం కలిగిన సీనియర్లు, ఉత్సాహవంతులైన యువనేతలు

(మిగతా 2వ పేజీలో)



## కేరళం సారధులకు అభినందనలు: సీఎం రేవంత్

హైదరాబాద్ : కేరళ వంటి చైతన్యవంతమైన గడ్డపై అసాధారణ పట్టుదలతో, అలుపెరగని పోరాట పటిమను ప్రదర్శించి, స్ఫూర్తిదాయక విజయాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ కూటమి సారథులకు, అంకితభావం కలిగిన కార్యకర్తలకు, పార్టీ సైనికులందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భినందనలు తెలిపారు. ఈ చారిత్రాత్మక విజయం దిశగా మా అందరినీ నడిపించిన మన గొప్ప నాయకత్వానికి, ముఖ్యంగా రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, ప్రియాంక గాంధీ, దీపా దాస్ మున్షీ , కే.సి. వేణుగోపాల్ అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. వ్యక్తిగతంగా, కేరళ ఎన్నికల ప్రచార పర్వంలో నాపై అపారమైన అభిమానాన్ని కురిపించి, నిరుపమానమైన సోదరభావాన్ని చాటుకున్న యూడీఎఫ్ నాయకులకు, మద్దతుదారులకు, కేరళ ప్రజలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. అభ్యుదయ భావజాలం, , ప్రజాస్వామ్య స్ఫూర్తిని పుణికిపుచ్చుకున్న మన రెండు రాష్ట్రాలు దేశానికే ఆదర్శమని అన్నారు.అభివృద్ధిని శ్వాసించే మనం, దశాబ్ద కాలపు వంచనను, నిరాశానిస్పృహలను పారద్రోలి... కాంగ్రెస్ సుపరిపాలనలో ఉజ్వల భవిష్యత్తు వైపు సాగే నవశకానికి నాంది పలకబోతున్నమని అన్నారు.

## భవిష్యత్తు బీజేపీదే



హైదరాబాద్ : ఈ నెల 10 న జరగబోయే ప్రధాని మోదీ బహిరంగ సభ విజయవంతం చేయాలని భాజాపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపు నిచ్చారు. రెండు లక్షల మంది ప్రజలతో బహిరంగ సభకు సన్నాహాలు చేస్తున్నాము. దేశంలో మార్పు జరుగుతుంది..మోదీ రాకతో తెలంగాణ లో పెను మార్పులు రానున్నాయి.. భాజాపా శకం ప్రారంభం కానుంది. పశ్చిమ బెంగాల్ లో భాజాపా గెలుపు దిశగా వెళ్తుండడం శుభ పరిణామం. ఎన్నికల ప్రచారంలోనే భాజపా స్పష్టమైన ఆధిక్యం సాధిస్తుందని చెప్పామని అన్నారు. మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ లో ఎన్నికల అనంతరం మరోసారి మోదీ అడుగుపెట్టనున్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో భాజపా కు వచ్చిన ఫలితాలు చూస్తుంటే ఇదే తెలంగాణలో పునరావృతం అవుతుందని అనుకుంటున్నాము. బెంగాల్,అస్సాం రాష్ట్రాల్లో భాజపా ప్రభంజనం స్పష్టంగా కనిపిస్తుంది. కేరళ,తమిళనాడు లో ఆశించిన ఫలితాలు వస్తున్నాయి. రాష్ట్రాల అభివృద్ధి తోనే దేశ అభివృద్ధి ముడిపడి ఉంది. తెలంగాణలో 7 వేల కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. రాబోయే హైదరాబాద్ తో పాటు మరో రెండు కార్పొరేషన్ లలో భాజాపా విజయం సాధించేందుకు కృషి చేస్తున్నాం. భవిష్యత్తు భాజపా పార్టీదే అని అన్నారు.







## గేమ్ ఛేంజర్ కానున్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్

వరంగల్, మే 4, ( వాయిస్ టుడే) : తెలంగాణ పారిశ్రామిక ముఖచిత్రంలో వరంగల్ జిల్లా మరో చారిత్రాత్మక ఘట్టానికి వేదిక కాబోతోంది. గీసుకొండ, సంగెం మండలాల పరిధిలో 1,327 ఎకరాల్లో విస్తరించిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వ 'పీఎం మిత్ర' పథకం కింద బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన ఈ పార్క్‌ను, ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఇది కేవలం ఒక పారిశ్రామిక ప్రాజెక్ట్ మాత్రమే కాదు, ఉత్తర తెలంగాణ ఆర్థిక గమనాన్ని మార్చే ఒక గేమ్ ఛేంజర్.కేంద్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '5ఎఫ్' విజన్ (ఫార్మ్, ఫార్మ్ టు ఫైబర్, ఫైబర్ టు ఫ్యాక్టరీ, ఫ్యాక్టరీ టు ఫ్యాషన్, ఫ్యాషన్ టు ఫారిన్) కాన్సెప్ట్‌తో ఈ పార్క్

(మిగతా 2వ పేజీలో)

## మద్యం ధరలకు రెక్కలు



హైదరాబాద్, మే 4, ( వాయిస్ టుడే) : తెలంగాణలో మద్యం ధరలు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు మద్యం ధరలు చివరిసారిగా 2023 మే నెలలో పెంచారు. ఆ తరువాత ఏడాదికిపైగా మద్యం ధరలు స్థిరంగా ఉండటంతో ప్రస్తుతం మరోసారి పెంపునకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. మద్యం ధరల పెంపుపై ప్రభుత్వం నియమించిన కమిటీ డిస్టిలరీల ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. ఈ కమిటీలో ఆర్థిక, ఆమోదం, పరిశ్రమ శాఖల అధికారులు ఉన్నారు. ధరల పెంపునకు కారణాలు నివేదించనున్నారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చులు,

(మిగతా 2వ పేజీలో)

# మళ్లీ నిరాశేనా..

హైదరాబాద్, మే 4, ( వాయిస్ టుడే) : తెలంగాణలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మంత్రివర్గ విస్తరణ ప్రక్రియ మరింత ఆలస్యమయ్యేలా కనిపిస్తోంది. మంత్రివర్గం నుంచి కొందరిని తొలగించే అవకాశం ఉండగా.. కొత్త వారికి సైతం కేబినెట్‌లో అవకాశం లభించనుంది.కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణ మంత్రివర్గ ప్రక్షాళన, విస్తరణపై ఫోకస్ చేయనుందని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న ఖాళీల్లో మరో ఇద్దరు నేతల్ని రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకునేందుకు వీలుంది. ఇందులో ఒక స్థానాన్ని ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయించే ఛాన్స్ ఉండటంతో రేసులో బాలూనాయక్, రామచంద్రునాయక్ వంటి నాయకులు ఉన్నారు. మంత్రి పదవి తమనే వరిస్తుందని దీమాగా ఉన్నారు. అయితే రామచంద్రునాయక్‌ను గత ఏడాది డిప్యూటీ స్పీకర్ పోస్టుకు ఖరారు చేసినప్పటికీ శాసనసభలో ఇంకా ఎంపిక ప్రక్రియ పూర్తి చేయలేదు. ఇక మరో మంత్రి పదవి బెర్త్ కోసం పలువురు నేతల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలకే అధిష్ఠానం ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో సీనియర్ నేతలు, పార్టీ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ సూచించే వారి పేర్లను సైతం కాంగ్రెస్ అధిష్టానం పరిశీలించనుంది. కొందరు మంత్రుల వ్యవహారశైలిపై ప్రజల్లో అసంతృప్తి ఉన్నందున పార్టీకి సైతం డ్యామేజ్ జరగకూడదని వారినిమార్చాలని రేవంత్ సూచించే అవకాశాలున్నాయి.ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి తెలంగాణ క్యాబినెట్‌లో ప్రాతినిధ్యం లేదు. మరోవైపు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క, సీతక్క మంత్రులుగా ఉన్నారు. నిజామాబాద్ నుంచి సీనియర్ ఎమ్మెల్యే పి. సుదర్శన్‌రెడ్డి ప్రస్తుతం క్యాబినెట్ హోదాలో ప్రభుత్వ సలహాదారుగా ఉన్నారు. ఆయనను మంత్రిగా తీసుకుంటారా లేక ఇదే జిల్లాకు చెందిన పీసీసీ చీఫ్, రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు అయిన మహేశ్‌కుమార్ గౌడ్‌కు మంత్రి పదవి దక్కుతుందా అనేది ఆసక్తికరంగా మారింది. అయితే రేవంత్ మాత్రం మహేష్ గౌడ్‌ను పార్టీ పరంగానే ప్రయోజనం కోసం పీసీసీ అధ్యక్షుడిగానే కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి విజయం సాధించాలంటే మహేష్ గౌడ్ లాంటి నేత పార్టీ సారథిగా ఉండాలని రేవంత్ భావిస్తున్నారు.మంత్రి పదవి కోసం చాలా మంది రేసులో ఉన్నప్పటికీ ప్రత్యేకంగా వినిపించే పేరు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మునుగోడు ఎమ్మెల్యే తనకు ఖచ్చితంగా అవకాశం లభిస్తుందని నమ్ముతున్నారు. అయితే ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇప్పటికే మంత్రిగా ఉండటం మైనస్ అవుతోంది. కుటుంబం నుంచి ఒకే మంత్రి పదవి ఇవ్వాలని, రెండు పదవులు ఇవ్వకూడదని కాంగ్రెస్ హైకమాండ్ అభ్యంతరం తెలుపుతోంది. రేవంత్ రెడ్డి అధిష్టానంతో మాట్లాడి ఒప్పించడం అంత ఈజీ కాదని వినిపిస్తోంది. వీరితో పాటు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, మల్‌రెడ్డి రంగారెడ్డి, మదన్‌మోహన్ రావు, రామ్మోహన్ రెడ్డి కూడా మంత్రి పదవి రేసులో ఉన్నారు. ప్రేమ్ సాగర్ రావుకు క్యాబినెట్ హోదాలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ పదవి

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ ఆఫ్ ప్రజలు
మంగళవారం, మే 5, 2026

# సౌత్‌లో కాంగ్రెస్‌కు మరో స్టేట్

భర్తీ చేస్తూ సమష్టిగా వెళ్లడం యూడీఎఫ్‌కు ప్లస్ అయ్యింది.

### మైనారిటీ ఓట్ల పోలరైజేషన్

కేరళలో గెలుపోటములను శాసించే ముస్లిం, క్రైస్తవ ఓటు బ్యాంకు ఈసారి యూడీఎఫ్ వైపు బలంగా నిలిచింది. గత ఎన్నికల్లో లెఫ్ట్ పార్టీల వైపు మొగ్గు చూపిన క్రైస్తవ వర్గాలు, ఈసారి రబ్బరు ధరల పతనం , మతపరమైన సమీకరణాలతో మళ్లీ యూడీఎఫ్ గూటికి చేరాయి. ముస్లిం లీగ్ తన మలబార్ కోటను పటిష్టం చేసుకోవడమే కాకుండా, సెక్యులరిజం విషయంలో కాంగ్రెస్‌నే నమ్మదగిన శక్తిగా ఆయా వర్గాలు గుర్తించాయి.

### యువతలో అసహనం - నిరుద్యోగం

కేరళలో నిరుద్యోగితా రేటు ఎక్కువగా ఉండటం, ప్రభుత్వం కేవలం పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియామకాల్లో తమ అనుచరులకే ప్రాధాన్యత ఇస్తుందనే ఆరోపణలు యువతను కమ్యూనిస్టులకు దూరం చేశాయి. విద్యావంతులైన కేరళ యువత మెరుగైన అవకాశాల కోసం విదేశాలకు వలస వెళ్లాల్సి రావడంపై యూడీఎఫ్ చేసిన ప్రచారం క్షేత్రస్థాయిలో పనిచేసింది. మార్పుతోనే ఉపాధి అనే నినాదం యువ ఓటర్లను ఆకర్షించింది. కొన్ని కీలక నియోజకవర్గాల్లో బీజేపీ ఓట్లు యూడీఎఫ్ అభ్యర్థులకు బదిలీ అయ్యాయి. ఎల్‌డీఎఫ్‌ను ఓడించాలనే ఉద్దేశంతో బీజేపీ వ్యూహాత్మకంగా వ్యవహరించిందనే వాదనలు వినిపిస్తున్నాయి. త్రిముఖ పోటీ జరిగిన చోట కూడా బీజేపీ ఓట్లు చీలిపోకుండా ఉండటం పరోక్షంగా కాంగ్రెస్ కూటమికి కలిసి వచ్చింది.కేరళ ఓటర్లు ఎప్పుడూ అతిగా అధికార గర్వం ప్రదర్శించే వారిని సహించరు. పినరయి విజయన్ సర్కార్ గత విజయం ఇచ్చిన అతివిశ్వాసంతో ప్రజాభిప్రాయాన్ని నిర్లక్ష్యం చేయడం, ఆర్థిక నిర్వహణలో విఫలమవ్వడం యూడీఎఫ్‌కు మార్గం



సుగమం చేశాయి. దశాబ్ద కాలం తర్వాత అధికార పీఠాన్ని అధిరోహిస్తున్న యూడీఎఫ్ ముందు ఇప్పుడు సవాళ్లు కొండంత ఉన్నాయి. ఆర్థిక సంక్షోభం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించడమే కొత్త ప్రభుత్వం ముందున్న తక్షణ కర్తవ్యం.

# గేమ్ ఛేంజర్ కానున్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్

రూపుదిద్దుకుంది. అంటే పత్తి సాగు చేసే రైతు నుంచి, విదేశీ వీధుల్లో ఫ్యాషన్ దుస్తుల ప్రదర్శన వరకు ఒకే గొడుగు కింద కార్యకలాపాలు సాగుతాయి. ఇందుకోసం కేంద్రం మొదటి దశలో 200 కోట్లు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గడిచిన రెండేళ్లలో పనులు శరవేగంగా పూర్తయ్యాయి.మొత్తం 1,695 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అభివృద్ధి చెందిన ఈ పార్క్‌లో అత్యాధునిక మౌలిక సదుపాయాలు కల్పించారు. పరిశ్రమల కోసం ప్రత్యేకంగా 232/132/33 కేవీ పవర్ సబ్ స్టేషన్లు, 220 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్లు ఏర్పాటు చేశారు. రోజుకు 12 ఎంఎల్?డీ నీటిని సరఫరా చేసే వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. పారిశ్రామిక వ్యర్థాలను శుద్ధి చేసేందుకు 5 ఎంఎల్?డీ సామర్థ్యం కలిగిన 'సీఈటీపీ జీరో లిక్విడ్ డిశ్చార్జ్' ప్లాంట్ ట్రయల్ రన్‌లో ఉంది.ఒకప్పుడు పనుల జాప్యంతో నిరాశ చెందిన స్థానిక యువతకు, రైతులకు ఈ పార్క్ ఇప్పుడు ఆశాదీపంలా మారింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 24,400 మందికి నేరుగా ఉపాధి లభించనుంది. ఇప్పటికే 2 వేల మంది విధుల్లో ఉండగా, రానున్న రోజుల్లో శిక్షణ పొందిన వేలాది మందికి అవకాశాలు దక్కనున్నాయి. ఇప్పటికే గణేశా ఎకో, యంగ్ వన్ వంటి కంపెనీలు ఉత్పత్తి ప్రారంభించాయి. ప్రముఖ బ్రాండెడ్ కంపెనీ 'కైటెక్స్' కూడా ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఇప్పటివరకు 3842 కోట్ల పెట్టుబడులు రాగా, భవిష్యత్తులో ఇది 6వేల కోట్లకు చేరుతుందని అంచనా.2017లో శంకుస్థాపన జరిగినప్పటి నుంచి ఎన్నో ఆటంకాలను దాటుకుని నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఓరుగల్లు గడ్డపై అంతర్జాతీయ స్థాయి టెక్స్‌టైల్ హబ్ సాకారమైంది. పార్క్‌లోని 62 శాతం భూములు ఇప్పటికే ఇండస్ట్రీలకు కేటాయించడమే దీనికున్న డిమాండ్‌కు నిదర్శనం. పత్తి పండించే రైతుకు గిట్టుబాటు ధర, స్థానిక యువతకు ఉద్యోగం, విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చే ఎగుమతులు.. ఇలా అన్ని కోణాల్లోనూ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ తెలంగాణ ప్రగతి చక్రంలో కీలక మైలురాయిగా నిలవబోతోందితెలంగాణ పారిశ్రామిక ముఖచిత్రంలో వరంగల్ జిల్లా మరో చారిత్రాత్మక ఘట్టానికి వేదిక కాబోతోంది. గీసుకొండ, సంగెం మండలాల పరిధిలో 1,327 ఎకరాల్లో విస్తరించిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వ 'పీఎం మిత్ర' పథకం కింద బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన ఈ పార్క్‌ను, ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఇది కేవలం ఒక పారిశ్రామిక ప్రాజెక్ట్ మాత్రమే కాదు, ఉత్తర తెలంగాణ ఆర్థిక గమనాన్ని మార్చే ఒక గేమ్ ఛేంజర్.కేంద్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '5ఎఫ్' విజన్ (ఫార్మ్, ఫార్మ్ టు ఫైబర్, ఫైబర్ టు ఫ్యాక్టరీ, ఫ్యాక్టరీ టు ఫ్యాషన్, ఫ్యాషన్ టు ఫారిన్) కాన్సెప్ట్‌తో ఈ పార్క్ రూపుదిద్దుకుంది. అంటే పత్తి సాగు చేసే రైతు నుంచి, విదేశీ వీధుల్లో ఫ్యాషన్ దుస్తుల ప్రదర్శన వరకు ఒకే గొడుగు కింద కార్యకలాపాలు సాగుతాయి. ఇందుకోసం కేంద్రం మొదటి దశలో 200 కోట్లు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గడిచిన రెండేళ్లలో పనులు శరవేగంగా పూర్తయ్యాయి.మొత్తం 1,695 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అభివృద్ధి చెందిన ఈ పార్క్‌లో అత్యాధునిక మౌలిక సదుపాయాలు కల్పించారు. పరిశ్రమల కోసం ప్రత్యేకంగా 232/132/33 కేవీ పవర్ సబ్ స్టేషన్లు, 220 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్లు ఏర్పాటు



చేశారు. రోజుకు 12 ఎంఎల్?డీ నీటిని సరఫరా చేసే వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. పారిశ్రామిక వ్యర్థాలను శుద్ధి చేసేందుకు 5 ఎంఎల్?డీ సామర్థ్యం కలిగిన 'సీఈటీపీ జీరో లిక్విడ్ డిశ్చార్జ్' ప్లాంట్ ట్రయల్ రన్‌లో ఉంది.ఒకప్పుడు పనుల జాప్యంతో నిరాశ చెందిన స్థానిక యువతకు, రైతులకు ఈ పార్క్ ఇప్పుడు ఆశాదీపంలా మారింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 24,400 మందికి నేరుగా ఉపాధి లభించనుంది. ఇప్పటికే 2 వేల మంది విధుల్లో ఉండగా, రానున్న రోజుల్లో శిక్షణ పొందిన వేలాది మందికి అవకాశాలు దక్కనున్నాయి. ఇప్పటికే గణేశా ఎకో, యంగ్ వన్ వంటి కంపెనీలు ఉత్పత్తి ప్రారంభించాయి. ప్రముఖ బ్రాండెడ్ కంపెనీ 'కైటెక్స్' కూడా ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఇప్పటివరకు 3842 కోట్ల పెట్టుబడులు రాగా, భవిష్యత్తులో ఇది 6వేల కోట్లకు చేరుతుందని అంచనా.2017లో శంకుస్థాపన జరిగినప్పటి నుంచి ఎన్నో ఆటంకాలను దాటుకుని నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఓరుగల్లు గడ్డపై అంతర్జాతీయ స్థాయి టెక్స్‌టైల్ హబ్ సాకారమైంది. పార్క్‌లోని 62 శాతం భూములు ఇప్పటికే ఇండస్ట్రీలకు కేటాయించడమే దీనికున్న డిమాండ్‌కు నిదర్శనం. పత్తి పండించే రైతుకు గిట్టుబాటు ధర, స్థానిక యువతకు ఉద్యోగం, విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చే ఎగుమతులు.. ఇలా అన్ని కోణాల్లోనూ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ తెలంగాణ ప్రగతి చక్రంలో కీలక మైలురాయిగా నిలవబోతోంది.

## బెంగాల్‌లో మమత శకానికి ముగింపు..
## 12 ఏళ్లనాటి శపథం నెరవేర్చుకున్న అమిత్ షా!

### బెంగాల్ గడ్డపై కాషాయ జెండా ఎగరేసిన అమిత్ షా!
### 'ఎవరీ అమిత్ షా?' అన్న మమతకు ఫలితాలతో సమాధానం!
### పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ చారిత్రక విజయం!
### దశాబ్దాల పోరాటం.. బెంగాల్‌లో టీఎంసీని గద్దెదించిన బీజేపీ!

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఒక శకం ముగిసింది. 15 ఏళ్లుగా తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించిన మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పాలనకు తెరపడింది. సోమవారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) చారిత్రక విజయం సాధించి, రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. ఈ గెలుపు రాత్రికిరాత్రే సాధ్యమైంది కాదు. దీని వెనుక దశాబ్దాల క్షేత్రస్థాయి కృషి, పక్కా వ్యూహం, మరీ ముఖ్యంగా పన్నెండేళ్ల క్రితం బీజేపీ నేత అమిత్ షా చేసిన శపథం ఉన్నాయి. 2014 డిసెంబర్‌లో కోల్‌కతాలో జరిగిన ఒక ర్యాలీలో అమిత్ షా మాట్లాడుతూ "'ఎవరీ అమిత్ షా?' అని మమతా బెనర్జీ అడిగారు. నేను అమిత్ షా, బీజేపీలో ఒక చిన్న కార్యకర్తను. బెంగాల్ గడ్డపై నుంచి తృణమూల్ కాంగ్రెస్‌ను పెకిలించి వేయడానికే ఇక్కడికి వచ్చాను" అని సవాల్ విసిరారు. అప్పుడు చాలామంది దీనిని తేలిగ్గా తీసుకున్నా, సరిగ్గా 12 ఏళ్ల తర్వాత ఆయన చేసిన శపథం ఇప్పుడు నిజమైంది. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న తరుణంలో, నాటి వీడియో సోషల్ మీడియాలో మళ్లీ వైరల్ అయింది. 293 స్థానాలకు గాను జరిగిన ఈ ఎన్నికల్లో బీజేపీ 207 సీట్లు గెలుచుకుని, సులభంగా మ్యాజిక్ ఫిగర్ 148ని దాటింది. 15 ఏళ్లు అధికారంలో ఉన్న టీఎంసీ కేవలం 80 స్థానాలకే పరిమితమైంది. దశాబ్దం క్రితం బెంగాల్‌లో దాదాపు ఉనికిలోనే లేని బీజేపీ, ఈ స్థాయికి చేరుకోవడం వెనుక అమిత్ షా వ్యూహాత్మక పాత్ర కీలకం. మొదట్లో 'ఉత్తరాది పార్టీ'గా ముద్రపడిన బీజేపీ, బెంగాలీ సంస్కృతిని, భాషను అర్థం చేసుకోలేదనే విమర్శలు ఎదుర్కొంది. 1982లో కేవలం 0.58 శాతం ఓటు షేర్‌తో ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం, 2011 వరకు ఒక్క అసెంబ్లీ సీటు కూడా గెలవలేకపోయింది. కానీ, పట్టువదలకుండా గ్రామాల్లో, బూత్‌ల స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారించింది. స్థానిక సమస్యలను అర్థం చేసుకునే నాయకులను తయారుచేసింది. ఈ వ్యూహం 2016లో ఫలించి 3 సీట్లు గెలుచుకుంది. 2021 నాటికి ఆ సంఖ్య 77కు పెరిగింది. ఇక 2026 ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పూర్తిస్థాయిలో రంగంలోకి దిగారు. చివరి రెండు వారాలు రాష్ట్రంలోనే మకాం వేసి 50కి పైగా ర్యాలీలు, రోడ్‌షోలు నిర్వహించారు. సందేశ్‌ఖాలీ హింసాకాండ, అవినీతి, శాంతిభద్రతల వైఫల్యం వంటి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఏడో వేతన సంఘం అమలు, కఠినమైన శాంతిభద్రతల పరిరక్షణ వంటి హామీలు ఓటర్లను ఆకట్టుకున్నాయి. రికార్డు స్థాయిలో 92-93 శాతం పోలింగ్ నమోదు కావడం ఒక 'నిశ్శబ్ద విప్లవానికి' సంకేతమని, ఫలితాలు దానిని రుజువు చేశాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒక చిన్న కార్యకర్తగా మొదలైన ప్రయాణంలో, తన శపథాన్ని నిలబెట్టుకుని అమిత్ షా బెంగాల్‌లో కాషాయ జెండాను ఎగరేశారు.

## మద్దతు కావాలంటే విజయ్ రావాల్సిందే...
## కాంగ్రెస్ నేత కార్తీ చిదంబరం

### తమిళనాడు ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా విజయ్ టీవీకే
### ప్రభుత్వ ఏర్పాటుకు ఇంకా 10 మంది ఎమ్మెల్యేలు అవసరం
### తమ మద్దతు కావాలంటే విజయే వచ్చి అడగాలన్న కార్తి చిదంబరం



తమిళనాడు రాజకీయాల్లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. సంచలన విజయం సాధించిన నటుడు విజయ్ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీకి కొద్ది దూరంలో నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో పొత్తులపై చర్చ మొదలవ్వగా, కాంగ్రెస్ సీనియర్ నేత కార్తీ చిదంబరం కీలక వ్యాఖ్యలు చేశారు. మద్దతు అవసరమైన విజయే ఇతర పార్టీలను సంప్రదించాలని ఆయన స్పష్టం చేశారు. "సాధారణంగా మద్దతు కోరుకునే పార్టీయే ఇతరుల వద్దకు వెళ్తుంది, అంతేగానీ మద్దతు ఇచ్చే పార్టీలు కావు" అని అన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌కు మరో 10 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరమని, ఆ సంఖ్యను సమీకరించుకోవడం ఆయనకు పెద్ద కష్టం కాబోదని అభిప్రాయపడ్డారు. తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు గాను విజయ్ పార్టీ టీవీకే 108 స్థానాల్లో గెలుపొందింది. ప్రభుత్వ ఏర్పాటుకు 128 స్థానాలు అవసరం. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 5, డీఎంకే 59, ఏఐఏడీఎంకే 47 సీట్లు గెలుచుకున్నాయి. దాదాపు 60 ఏళ్లుగా కొనసాగుతున్న ద్రవిడ పార్టీల రాజకీయాలకు ముగింపు పలకాలనే నినాదంతో విజయ్ ప్రజల్లోకి వెళ్లారు. ముఖ్యంగా యువత ఆయనకు అండగా నిలిచింది. డీఎంకే, ఏఐఏడీఎంకేలతో పొత్తు పెట్టుకునేది లేదని విజయ్ గతంలోనే చెప్పడంతో కాంగ్రెస్ మద్దతు కీలకంగా మారింది. విజయ్ పాలన ఎలా ఉంటుందనే ప్రశ్నకు కార్తీ బదులిస్తూ "ప్రజలు మార్పు కోరుకున్నారు. ఆ మార్పు ఎలా ఉంటుందో విజయ్ వివరించాలి. ఆయన తన పాలనా నమూనాను ఇంకా ప్రజల ముందు ఉంచలేదు. అయినా ప్రజలు ఆయన్ను విశ్వసించారు" అని పేర్కొన్నారు.

# హిమంత్‌శర్మ మ్యాజిక్

శాశ్వత ఓటు బ్యాంకుగా మార్చాయి. మహిళా ఓటర్లు గంపగుత్తగా బీజేపీకి పట్టం కట్టడం ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది.ఈశాన్య రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత అస్సాంలో స్పష్టంగా కనిపిస్తోంది. బ్రహ్మపుత్ర నదిపై నిర్మించిన వంతెనలు, మెరుగైన రహదారి సౌకర్యాలు, గౌహతి విమానాశ్రయం విస్తరణ వంటి పనులు అస్సాం ముఖచిత్రాన్ని మార్చేశాయి. ఈ అభివృద్ధిని ప్రజలు ప్రత్యక్షంగా చూస్తుండటంతో, మళ్ళీ బీజేపీకే అవకాశం ఇవ్వాలని వారు నిర్ణయించుకున్నారు.బీజేపీ-ఆర్ఎస్ఎస్ క్షేత్రస్థాయి యంత్రాంగం అస్సాంలో చాలా బలంగా ఉంది. బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేయడంతో పాటు, స్థానిక తెగలు, చిన్న చిన్న సామాజిక వర్గాలను ఏకం చేయడంలో బీజేపీ విజయవంతమైంది. మరోవైపు, విపక్ష కాంగ్రెస్ తన సంస్థాగత లోపాలను సరిదిద్దుకోలేకపోవడం, గౌరవ్ గొగోయ్ వ్యక్తిగతంగా పోరాడినా పార్టీ పరంగా వెనుకబడటం బీజేపీకి సానుకూలంగా మారింది.అస్సామీ సంస్కృతిని కాపాడటం, అక్రమ చొరబాట్లను అరికట్టడం వంటి అంశాలపై బీజేపీ తీసుకున్న స్టాండ్ స్థానిక ప్రజల్లో నమ్మకాన్ని కలిగించింది. సీఏఏ పై వ్యతిరేకత ఉన్నప్పటికీ, దానిని అభివృద్ధి, భద్రత అనే అంశాలతో బీజేపీ సమర్థవంతంగా కౌంటర్ చేయగలిగింది. అస్సాం ప్రజల సొంత అస్తిత్వానికి బీజేపీ రక్షణగా ఉంటుందనే భావన ఓటర్లలో బలంగా నాటుకుపోయింది. అస్సాంలో బీజేపీ విజయం అనేది కేవలం ఎన్నికల మేనేజ్‌మెంట్ కాదు, అది ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా చేసిన పాలనకు దక్కిన పురస్కారం. దశాబ్దాల కాంగ్రెస్ పాలన తర్వాత, అస్సాం ప్రజలు ఇప్పుడు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న బీజేపీ వెంటే ఉంటామని ఈ హ్యాట్రిక్ విజయంతో తేల్చి చెప్పారు. ఈ ఫలితం ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ పట్టును మరింత సుస్థిరం చేసింది.

# మళ్లీ నిరాశేనా..

ఇచ్చారు. కానీ ఆయన ఇంకా బాధ్యతలు చేపట్టలేదు. మంత్రివర్గ విస్తరణతో పాటు కొన్ని కీలక శాఖల్లో మార్పులు జరగనున్నాయని తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డికి అదనపు బారంగా మారిన కీలకమైన హోం శాఖ బాధ్యతను ఒక సీనియర్ మంత్రికి అప్పగిస్తారని పార్టీలోనూ వినిపిస్తోంది. ఇప్పటికే విద్యాశాఖ మంత్రిగా రేవంత్ ఉన్నప్పటికీ.. టెన్త్, ఇంటర్ ఫలితాలు ప్రభుత్వ సలహాదారు కేశవరావు విడుదల చేశారని తెలిసిందే. కేరళ ఎన్నికల ఫలితాల తర్వాతే తెలంగాణ మంత్రివర్గ ప్రక్షాళనపై కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది. కనుక కేబినెట్ విస్తరణకు మరికొన్ని రోజులు వేచి చూడక తప్పదు.

# మద్యం ధరలకు రెక్కలు

పన్నులు, రవాణా ఖర్చులు అధికమవడంతో ధరలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఏ బ్రాండ్ పై ఎంత ధర ఉండనుంది అంటేమద్యం ధరలు గత రెండేళ్లుగా స్థిరంగా కొనసాగాయి. దీంతో డిస్టిలరీలు నష్టాలు చవిచూస్తున్నాయని తెలుపుతున్నారు. దీంతో వారి ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వం నియమించిన కమిటీకి నివేదించారు. దీనిపై కమిటీ పరిశీలిస్తోంది. ఇందులో భాగంగా సాధారణ బ్రాండ్ ఫుల్ బాటిల్‌పై రూ. 60, ప్రీమియం బ్రాండ్‌లపై రూ. 100, హయ్యర్ కేటగిరీ బ్రాండ్‌లపై రూ. 120 పెంపు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే డిస్టిలరీల నుంచి వచ్చిన ప్రతిపాదనల ఆధారంగానే పెంపు ఉంటుందని సమాచారం. రెండేళ్లకోసారి జరిగే ధరల సవరణ ఈసారి ఆలస్యం అయ్యింది. కాబట్టి రెండు రోజుల్లోనే అధికారిక ప్రకటన వచ్చే సూచనలు ఉన్నాయి.ఈ ధరల పెంపు ప్రజల జీవితంపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. మద్యంపై ఆసక్తి ఉన్నవారికి ఖర్చు ఎక్కువవుతుంది. అయితే ప్రభుత్వం దీని ద్వారా ఆదాయం పెంచుకోవాలని భావిస్తోంది. గతంలో కూడా ఇలాంటి పెంపులు జరిగాయి. ఈసారి పెంపు మేర తక్కువగా ఉంటే కూడా ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది.అధికారిక ప్రకటన తర్వాత బార్లు, వైన్సులల్లో కొత్త ధరలు అమలవుతాయి. డిస్ట్రిక్ట్‌ల వారీగా మార్కెటింగ్ విభాగం పరిశీలిస్తుంది. ప్రస్తుతం ఈ విషయంపై రాజకీయ చర్చలు జరుగుతున్నాయి. ప్రతిపక్షాలు దీన్ని విమర్శిస్తున్నాయి. మద్యం ధరల పెంపు రాష్ట్ర ఆర్థికాలకు ఎలా దోహదపడుతుందో చూడాలి.ఇదిలా ఉండగా ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో గణనీయంగా పెరిగాయి. ప్రభుత్వం బీర్ల గరిష్ఠ చిల్లర ధర (MRP)పై సుమారు 15 శాతం పెంపు జారీ చేసింది. దీంతో లైట్ బీర్ దాదాపు రూ. 150 నుంచి సుమారు రూ. 180కి పెరిగింది. స్ట్రాంగ్ బీర్ రూ. 160 నుంచి దాదాపు రూ. 190కి పెరిగింది. మరికొన్ని ప్రీమియం బ్రాండ్లలో ఒక్కో బీర్‌పై సగటున రూ. 30 నుంచి 40 వరకు పెంచారు. అయితే మద్యం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో బీర్ల ధరలు పెరుగుతాయా..? చూడాలి.




# ట్రయిల్ రన్‌లో ఓపీ

హైదరాబాద్, మే 4, ( వాయిస్ టుడే) : మెడికల్ సైన్సెస్ లో అవుట్ పేషెంట్ సేవలు ప్రారంభం కానున్నాయి. నెల రోజుల పాటు ట్రయల్ రన్ (ప్రయోగాత్మక నిర్వహణ)లో భాగంగా ఈ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.ప్రయోగాత్మక దశలో భాగంగా ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఓపీ మరియు డయాగ్నోస్టిక్ (వ్యాధి నిర్ధారణ పరీక్షలు) సేవలు అందుబాటులో ఉంటాయి. ఈ సమయంలో వచ్చే రోగులకు వైద్య పరీక్షలతో పాటు అవసరమైన ప్రాథమిక పరీక్షలు కూడా అక్కడే నిర్వహిస్తారు. ఈ నెల రోజుల ట్రయల్ రన్ ద్వారా ఆసుపత్రి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను గుర్తించి, భవిష్యత్తులో పూర్తిస్థాయి సేవలను ఎలాంటి ఆటంకాలు లేకుండా అందించాలని అధికారులు భావిస్తున్నారు.సాధారణ ప్రభుత్వాసుపత్రులకు భిన్నంగా టిమ్స్ సనత్‌నగర్‌లో 22 రకాల వైద్య విభాగాలు కొలువుదీరాయి. ఇందులో ప్రధానంగా ఏం ఉన్నాయంటే..?

**కార్డియాలజీ (గుండె సంబంధిత), న్యూరాలజీ (నరాల సంబంధిత), నెఫ్రాలజీ (కిడ్నీ సంబంధిత), గ్యాస్ట్రో ఎంటరాలజీ యూరాలజీ, జనరల్ మెడిసిన్ - జనరల్ సర్జరీ**

ఈ కీలక విభాగాలతో పాటు మరికొన్ని సూపర్ స్పెషాలిటీ విభాగాలు కూడా ఈ ట్రయల్ రన్‌లో భాగం కానున్నాయి. ఇప్పటికే ఆయా విభాగాలకు అవసరమైన నిపుణులైన వైద్యులను, పారా మెడికల్ సిబ్బందిని ప్రభుత్వం అక్కడ నియమించింది.రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న ఓపీ సేవల కోసం అన్ని ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని.... మందుల లభ్యత మరియు పరీక్షల నిర్వహణలో సమన్వయం ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.నగరంలోని నాలుగు దిక్కులా టిమ్స్ ఆసుపత్రులను నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా సనత్‌నగర్ టిమ్స్ కీలక అడుగు వేసింది. ఈ ఆసుపత్రి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఉస్మానియా, నిమ్స్ వంటి ఆసుపత్రులపై ఒత్తిడి గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

# మున్నూరు కాపు పటేల్ సంఘం యూత్ కమిటీల విస్తరణకు శ్రీకారం





హైదరాబాద్ (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ యూత్ కమిటీ సభ్యుల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశం గ్రేటర్ హైదరాబాద్ పటేల్ సంఘం అధ్యక్షులు ఆర్.వి. మహేందర్ కుమార్ పటేల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపుల జనాభా కులగణనలో తీవ్రంగా తగ్గించి చూపించబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు జనాభా సుమారు 50 లక్షల వరకు ఉండగా, కేవలం 13 లక్షలుగానే నమోదు చేయడం అన్యాయమని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే సుమారు 5 లక్షలకు పైగా మున్నూరు కాపులు ఉన్నారని పేర్కొన్నారు.

ఇక ముందు గ్రేటర్ హైదరాబాద్‌లోని 300 డివిజన్లలో యూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి డివిజన్‌లో 15 మంది నిబద్ధత కలిగిన, నిజాయితీగా కుల అభివృద్ధి కోసం పని చేసే యువకులను ఎంపిక చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ యూత్ ప్రెసిడెంట్ ఎడ్ల విశాల్ పటేల్, యూత్ జనరల్ సెక్రటరీ కోపల్లి సత్యనారాయణ (బాబీ) పటేల్, స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ టీ. రాజుకుమార్ పటేల్‌లకు కీలక బాధ్యతలు అప్పగించారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, 300 డివిజన్లలో మహిళ, యూత్, స్టూడెంట్ విభాగాల కమిటీలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.



## డంపింగ్ యార్డ్ రిలే నిరాహారదీక్షల విరమణ

నాగారం, మే 4:-(వాయిస్ టుడే): జవహర్ నగర్ డంపింగ్ యార్డు తొలగించాలని గత పది రోజులుగా కొనసాగుతున్న నిరవధిక రీలే నిరాహార దీక్షలు విరమించారు. డంపింగ్ యార్డు వ్యతిరేక జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దీక్షలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ మేరకు ముగించారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ జేఏసీ ప్రతినిధులకు సోమవారం నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డంపింగ్ యార్డు సమస్యపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, త్వరలోనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ గోగుల సరిత, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ముప్పు రామారావు, జేఏసీ ప్రతినిధులు శంకర్ నారాయణ, పద్మచారి, ఎనుగు సంజీవరెడ్డి, మారం సమ్మిరెడ్డి, గావిని స్వర్ణ శ్రీనివాస్, జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ దమ్మైగూడ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, శంకర్ గౌడ్, కోటేష్ గౌడ్, దుర్గ ప్రసాద్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సాయి, వినయ్. జేఏసీ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



## దుండిగల్ సర్కిల్‌కు నూతన డీసీపీగా బాధ్యతలు చేపట్టిన డా. వెంకట మణికరణ్

### కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు, ప్రజాసేవపై చర్చలు

కుత్బుల్లాపూర్ మే 4(వాయిస్ టుడే ): దుండిగల్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. వెంకట మణికరణ్ ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీలో దుండిగల్ సర్కిల్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ముఖ్యంగా శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని నాయకులు సూచించారు. డిప్యూటీ కమిషనర్ డా. వెంకట మణికరణ్ మాట్లాడుతూ, ప్రజల భద్రతే తమ ప్రథమ కర్తవ్యమని, పోలీస్ శాఖ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## జల్దా రాఘవులు దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



కుత్బుల్లాపూర్ మే 4(వాయిస్ టుడే ): 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీ నగర్ వ్యవస్థాపక అధ్యక్షులు జల్దా రాఘవులు "దశదిన కర్మ" కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అయన చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీ నగర్ అభివృద్ధికి రాఘవులు చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నేతలపై ప్రతీకార రాజకీయాలు

### సంగారెడ్డి జైలులో మన్నె క్రిషాంక్‌ను పరామర్శించిన కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

కుత్బుల్లాపూర్ మే 4(వాయిస్ టుడే): సంగారెడ్డి జైలులో కాంగ్రెస్ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల్లో నిర్బంధంలో ఉన్న మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మన్నె క్రిషాంక్‌ను పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ సందర్భంగా ఆయనతో పాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, పాడి కౌశిక్ రెడ్డి, డా. కల్వకుంట్ల సంజయ్, కేపి వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరియు పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలతో బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు పెడుతోందని తీవ్రంగా విమర్శించారు. మన్నె క్రిషాంక్ ఒక చదువుకున్న యువకుడు, న్యాయవాది, పీహెచ్‌డీ పట్టా పొందిన వ్యక్తి. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమంలో ముందుండి పోరాడిన ఆయన, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత టీఎస్ఎండీసీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు అని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తూ, ప్రజల ముందుకు తీసుకువస్తున్నందుకు క్రిషాంక్‌పై వరుసగా కేసులు నమోదు చేస్తున్నారని కేటీఆర్.

## మహిళా అరక్షణ బిల్ ఆజ్ కరో అభి కరో అనే నినాదంతో పోస్ట్ కార్డులను పీఎం మోడీ పంపిన మహిళ కాంగ్రెస్



కుత్బుల్లాపూర్, మే 04 (వాయిస్ టుడే): జాతీయ అధ్యక్షురాలు అల్కాలాంబ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు స్వర్ణమ్మ సూచనల మేరకు మేడ్చల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఏ బ్లాక్ రేణుక రెడ్డి అధ్యక్షతన పోస్ట్ కార్డులపై సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాజాల రమ్య ఏ బ్లాక్ ఉపాధ్యక్షురాలు అశ్విని కార్యదర్శి లతా లలితమ్మ మాధవి రెడ్డి సహాయ కార్యదర్శి జాజాల అర్చన డివిజన్ అధ్యక్షురాలు సుజాత యాదవ్ మరియు వారి కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

### జేఏసీ నాయకులకు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నాగారం, మే 4:-(వాయిస్ టుడే): మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం జవహర్ నగర్ డంపింగ్ జేఏసీ సభ్యులు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కలిసి సమస్య ను వివరించారు. డంపింగ్ యార్డ్ సమస్యలు విన్న అనంతరం సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ నెల 15 వరకు పూర్తి స్థాయి నివేదిక కావాలని ఆదేశించారు. మే 15 తర్వాత అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు ఏలాంటి పరిష్కారం చూపాలి త్వరలోనే నూతనంగా ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డులపై అఖిలపక్ష సమావేశంలో అభిప్రాయాలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా మారిన పరిస్థితులను బట్టి విదేశాలలో చెత్త సేకరణ కోసం అవలంబిస్తున్న శాస్త్రీయ పద్దతులను అద్యయనం చేసేందుకు గాను అవసరమైతే అఖిలపక్ష పార్టీల కమిటీలతో పాటు అధికారుల బృందాన్ని విదేశాలకు పంపుతామని తెలిపారు. ఏండ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ఘటకేసర్ రైల్వే వంతెన నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై వజ్రెష్ యాదవ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళగా అధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి వంతెన వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మల్కాజిగిరి ఎంపీ ఈటేల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ముప్పు రామారావు, జేఏసీ ప్రతినిధులు శంకర్ నారాయణ, పద్మచారి, ఎనుగు సంజీవరెడ్డి, మారం సమ్మిరెడ్డి, గావిని స్వర్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## లాలాపేట్ వైదేహి డాల్ఫిన్ హై స్కూల్ పదో తరగతి 100% ఫలితాలు

నాచారం (వాయిస్ టుడే):లాలాపేట్ శాంతినగర్ లో ఉన్న వైదేహి డాల్ఫిన్ హై స్కూల్. ఈ పాఠశాల విద్యార్థి విద్యార్థునులు అందరు 99.9%. రిజల్ట్ తో చక్కగా ఉత్తీర్ణులైనారు. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులైనా భారతి ఎంతో కష్టపడి పిల్లలు చక్కగా చదువుకోని మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యేలా ప్రయత్నం చేసి సఫలమైనారు. పి. నిత్య అనే అమ్మాయి పాఠశాలలో అత్యధిక మార్కులతో మొదటి స్థాయిలో ఉత్తీర్ణురాలు అయింది. 559 మార్కులలో అగ్రస్థానంలో నిలిచింది. వర్ష అనే అమ్మాయి 521 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. జహీర్ - 518, కెవిన్ - 512, సయిస్తా - 483 వీళ్ళందరు కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణులై మంచి స్థానంలో నిలిచారు.



## ఘట్కేసర్ ఫ్లైఓవర్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వానకి విజ్ఞప్తి

నాగారం, మే 4:-(వాయిస్ టుడే): మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ నేతృత్వంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని సోమవారం కలిసి ఘట్కేసర్ ఫ్లైఓవర్ నిర్మాణ పనుల పురోగతిపై వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన రూ. 4.18 కోట్ల నిధులు పెండింగ్‌లో ఉన్నాయని, అవి వెంటనే మంజూరు చేసి పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫ్లైఓవర్ పూర్తి అయితే ఘట్కేసర్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
మంగళవారం 5 మే 2026

# చిల్కానగర్-బీరప్ప గడ్డ డివిజన్‌లలో 1 కోటి 12 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):-చిల్కానగర్,బీరప్ప గడ్డ డివిజన్లలో 1 కోటి 12 లక్షల రూపాయల వ్యయంతో పలు కాలనీలో బస్తీల్లో సీసీ రోడ్ల అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి 129 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పూర్తయిన గల్లీలలో సిసి రోడ్డు పనులు దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. అనంతరం మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఎలక్షన్ల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అభివృద్ధి పనుల ద్వారా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలుపుతూ, ఉప్పల్ నియోజకవర్గం సాంక్షన్ చేయించిన ఎమ్మెల్యేకి హ్యాట్సాఫ్ అని ఇప్పటివరకు ఎంతోమంది ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో అయ్యారు కానీ ఎవరు కూడా వంద పడకల హాస్పిటల్ ని తెలియక పోయారని ఆ ఘనత కేవలం బండారి లక్ష్మారెడ్డికి దక్కిందని అన్నారు, అదేవిధంగా మల్లికార్జున్ నగర్ శివరే ఔట్లెట్ పనులను కూడా వీలైనంత తొందరలో సాంక్షన్ చేయించి పూర్తి చేస్తామని తెలిపారు. అదేవిధంగా హైకోర్టు కాలనీ హెచ్ఎంటి చెరువుకి 30 కోట్ల రూపాయల నిధులు శాంక్షన్ చేయించిన ఎమ్మెల్యే గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ డివిజన్లోని వైకుంఠధామాల గురించి కొత్త ప్రతిపాదనలు పెట్టామని వాటిని ఎమ్మెల్యే ద్వారా సాంక్షన్ చేయించి త్వరలో పనులు మొదలుపెడతామని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బస్తీ వాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండు వేసవిలో వృథాగా పోతున్న వేలాది లీటర్ల మంజీర నీరు

### పట్టించుకోని జలమండలి అధికారులు

### అసలే వేసవి కాలం, తాగునీటి కష్టాలు, మంజీర నీరు నేల పాలు



నాగారం, మే 4:-(వాయిస్ టుడే): కాప్రా సర్కిల్ సౌత్ కమలా నగర్ వసుంధర ఉమన్స్ కళాశాల, గీతం జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న రోడ్డులో ప్లాట్ నంబర్ 28 శ్రీ నిధి గర్ల్స్ హాస్టల్ బిల్డింగ్ ముందు ఉదయం నుండి వేలాది లీటర్ల మంజీర నీరు వృథాగా నేలపై ఏరులై పారుతుంది, అసలే మండే వేసవి కాలం, ప్రజలు తాగునీరు దొరక్క ఇబ్బందులు పడుతుంటే ఇక్కడ మాత్రం మంచినీరు వృథాగా పోతుంది. లక్షలాది లీటర్ల మంజీర నీరు వృథాగా పోతున్నా జలమండలి, మున్సిపల్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఏమీ తెలియనట్లు అటువైపు వెళ్ళి చూడటం లేదు, వెంటనే జలమండలి అధికారులు మరమ్మత్తులు చేపట్టి మంజీర నీరు వృథాగా పోకుండా మంజీర పైప్ లైన్ బాగు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మే 9న కుత్బుల్లాపూర్‌లో హిందూ మహా సమ్మేళనం

### – ముఖ్య వక్తగా గరికీపాటి నరసింహారావు



కుత్బుల్లాపూర్ మే 4(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ వేణుగోపాలపురం, వాజపేయి నగర్ బస్తీ మరియు ఇంద్రసింగ్ నగర్ బస్తీ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ వేణుగోపాల స్వామి టెంపుల్ గ్రౌండ్ సమీపంలో 2026 మే 9వ తేదీ (శనివారం) సాయంత్రం 5:00 గంటల నుండి ఘనంగా హిందూ మహా సమ్మేళనం నిర్వహించబడనుంది. హిందూ ధర్మం, సంస్కృతి మరియు దేశభక్తి విలువలను పరిరక్షించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా హిందూ సంప్రదాయాలు మరియు దేశభక్తిని ప్రతిబింబించే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనదగిన కార్యక్రమంగా దీన్ని రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా ప్రముఖ ప్రవచనకర్తలు శ్రీ గరికీపాటి నరసింహారావు మరియు శ్రీ ఉప్పలంచ మల్లికార్జున పాల్గొని సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమం సమితి అధ్యక్షులు డా. గోపాల కృష్ణ ఆర్య, ప్రధాన కార్యదర్శి డా. బి. సమ్రాట్ కుమార్, ఉపాధ్యక్షులు నల్ల జై శంకర్ గౌడ్, పులి బాలరామ్, నాగ దీప్, సంయుక్త కార్యదర్శులు ప్రియాంక, బాబీ నీల, ప్రసన్న, జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది. హిందూ బంధువులను తమ కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆహ్వానించారు. మీడియా ప్రతినిధులు కార్యక్రమాన్ని కవర్ చేసి ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.



## నూతన డిజిపి సివి ఆనంద్‌ని కలిసిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి

నాచారం (వాయిస్ టుడే):తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్ ను ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ...రాష్ట్ర పోలీసు శాఖను సమర్థవంతంగా ముందుకు నడిపించాలని, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ సహకారం కీలకమని పేర్కొన్నారు. క్యాంపస్‌లలో శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో పోలీసుల పాత్ర కీలకమని అన్నారు. నూతన డీజీపీ సీవీ ఆనంద్ నాయకత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బరిగెల రాజు, మోతే ప్రవీణ్, కిషోర్, శ్రీధర్, చరణ్, రాజేందర్, రాము, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో 7 తులాల బంగారం మాయం

నాగారం, మే 4:-(వాయిస్ టుడే): కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపల్లి శ్రీనివాస కాలనీలో భారీ దొంగతనం జరిగింది. కాలనీకి చెందిన రాజశేఖర్ కుటుంబం 3రోజుల క్రితం ఊరికి వెళ్లగా, అదే అదనుగా భావించిన దొంగలు ఇంటి తాళం పగలగొట్టి లోపలికి చొరబడ్డారు. సోమవారం ఉదయం కుటుంబీకులు తిరిగొచ్చేసరికి బీరువాలోని 7 తులాల బంగారం, రూ.60,000 చోరీకి గురైనట్లు గుర్తించారు. బాధితుడు డయల్ 100కు కాల్ చేసి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




దొంగతనం వివరాలు వెల్లడిస్తున్న బాధితుడు రాజశేఖర్



## యువ ఇంజనీర్ల శిక్షణ బాధ్యతను పరిశ్రమలు స్వీకరించాలి

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

తెలంగాణాలో ఏటా చదువులు పూర్తి చేసుకుంటున్న 2 లక్షల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు శిక్షణనిచ్చి, ఉద్యోగాలకు సంసిద్ధులను చేసే కర్తవ్యాన్ని పరిశ్రమలు స్వీకరించాలని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. యూనివర్సిటీ చదువులకు, ఇండస్ట్రీ అవసరాలకు అంతరం పెరిగినందున ప్రతి సంస్థ తమ బాధ్యతగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని శ్రీధర్ బాబు సూచించారు. నగరానికి చెందిన పిఎస్ ఆర్ టెక్ హబ్ సంస్థ పదేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం నాడు బేగంపేట లోని వివాంతా హోటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. టెక్నాలజి రంగంలో నిత్యం ఎదురయ్యే పెను సవాళ్లను అధిగమించి పదేళ్లలో రూ.120 కోట్ల సంస్థగా నిలదొక్కుకునేలా చేయడం పట్ల పిఎస్ టెక్ హబ్ అధినేత పి. శ్రీరంగారావును శ్రీధర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు.

## ఫోన్ పోగొట్టుకొన్న భక్తుడు

### యాదగిరిగుట్ట దర్శనానికి వచ్చి ఫోన్ పోగొట్టుకున్నాడు ఒక భక్తుడు



హనుమాన్ మాలలో ఉన్నటువంటి ఉమేష్ కుమార్ దర్శనం చేసుకొని వేసవి తపానికి తట్టుకోలేక ప్రసాదం కౌంటర్ వైపు వచ్చి లడ్డు ప్రసాదాలు తీసుకొని సేద తీరుదామనే ఆత్రుత లో ఫోన్ పోగొట్టుకున్నాడు ఇంతలో ఎ.ఎస్. ఐ నాగేశ్వర్ రావు ప్రత్యేక శ్రద్ధ తో వెతికించి బాధితుడి కి ఫోన్ అందజేశారు. భక్తుడు మాట్లాడుతూ తను కూడా యాదాద్రి జిల్లా పోచంపల్లి మండలం జూలూరు గ్రామం నుండి యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనానికి వచ్చానని మధ్య తరగతి కుటుంబానికి చెందిన తనకు పోలీసుల సహాయంతో తన ఫోన్ తిరిగి వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు పోలీస్ మిత్రులకు సెక్యూరిటీ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

## హబ్సిగూడ డివిజన్లో బిజెపి నాయకుల సంబరాలు

### మిఠాయిలు పంచుతూ బాణాసంచా కాల్చిన బిజెపి నాయకులు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- పశ్చిమబెంగాల్, అస్సాం, పాండిచ్చేరి, ఎలక్షన్లలో భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న శుభ సందర్భంగా, హబ్సిగూడ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ విజయోత్సవ సంబరాలు పురస్కరించుకుని మిఠాయిలు పంచుతున్న రాష్ట్ర బిజెపి ఓబీసీ నాయకులు వేములకొండ సోమశేఖర్, జిల్లెల రవీందర్ రెడ్డి బొమ్మ గౌని ఘుపతి గౌడ్, సంజయ్ పటేల్, బండి పద్మ ,చింతకింది ప్రవీణ్, గీత సాదినేని , స్రవంతి, కట్ట భాస్కర్, అల్కాపురి సురేష్, ప్రతియ నాయక్ రాజు నాయక్ ,సాయి, తదితరులు పాల్గొని హబ్సిగూడ చౌరస్తాలో స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేసి బాణాసంచా కాల్చడం జరిగింది. తదనంతరం హబ్సిగూడ ప్సిగూడ స్వాతి టిఫిన్ సెంటర్ కెప్టెన్ వీరరాజిరెడ్డి పార్క్ రవీంద్ర నగర్ కాలనీలో సీనియర్ సిటిజన్స్ కి స్వీట్స్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంలో రాష్ట్ర బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ కి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## నాచారంలో బీజేపీ శ్రేణుల సంబరాలు

నాచారం (వాయిస్ టుడే): మూడు రాష్ట్రాలలో అఖండ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న భారతీయ జనతా పార్టీ. అస్సాం, వెస్ట్ బెంగాల్,పాండిచేరీ రాష్ట్రాలలో విజయకేతనం ఎగురవేసిన సందర్భంగా నాచారం డివిజన్ పరిధిలో అంగరంగ వైభవంగా బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్న నాచారం బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,మల్లెల నర్సింగ్ రావు, అనిత పద్మ రెడ్డి, బేక్కరి రవీందర్ రెడ్డి, చంద్రమౌళి,డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, ప్రకాష్,రాజిరెడ్డి, పాదం వెంకటేష్, యోగేశ్వర్ రెడ్డి, గందమల్ల గోపి, ఉదయ్ కిరణ్,అభిషేక్ గౌడ్, దయ గౌడ్, మోర నర్సింహా రెడ్డి, వేణుగోపాల్,నవీన్ గౌడ్,అమర్నాథ్, క్రాంతికుమార్,భాస్కర్,నర్సింహా రెడ్డి, కృష్ణ, శేఖర్, మంజులవాణి, పార్వతి, అరుణ, వరలక్ష్మి మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పశ్చిమ బెంగాల్ విజయంతో మూసాపేట్ చౌరస్తాలో బీజేపీ ఘన సంబరాలు

కూకట్‌పల్లి: మే 4(వాయిస్ టుడే): పశ్చిమ బెంగాల్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా, నేడు మూసాపేట్ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి వానసంచా కాల్చి, స్వీట్లు పంచిపెట్టి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొడిచర్ల మహేందర్ మాట్లాడుతూ, దేశ ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలన, శక్తివంతమైన నాయకత్వానికి మద్దతుగా బీజేపీకి భారీ మెజారిటీని కట్టబెట్టారని తెలిపారు. పశ్చిమ బెంగాల్ ఫలితాలు దేశవ్యాప్తంగా పార్టీపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావడం వల్లే ఈ విజయాన్ని సాధ్యమైందని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు పార్టీ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణలో రానున్న ఎన్నికల్లో బీజేపీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గున్నాల వినోద్ కుమార్, ఇట్ల మనోహర్, రామ్మోహన్, తూము శైలేష్, మల్లేష్ గౌడ్, డాకయ్య, ఐలయ్య, కొడిచెర్ల వినోద్, పండుగ జానకి, డివిజన్ ప్రధాన కార్యదర్శి రవి గౌడ్, ప్రశాంత్ రెడ్డి, కృష్ణ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, వెంకట, రాజేశ్వరి, బాలామణి, పొలాకి కిషోర్, సతీష్ గౌడ్, రారా చక్రధర్, స్వామి, పండగ గోపి, శ్రావణ్, తిరుపతి, మహేష్ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు.

## ఎమ్మెల్యే పద్మరావు గౌడ్ ఆధ్వర్యంలో... ఓటర్ల జాబితాను పరిశీలించిన మురారి స్మితా గౌడ్



నాచారం (వాయిస్ టుడే):మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పద్మరావు గౌడ్ మార్గదర్శకత్వం మేరకు, ప్రజాస్వామ్య ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వాన్ని నిర్ధారించేందుకు సికింద్రాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు మురారి స్మితా గౌడ్ సోమవారం ప్రత్యేక విస్తృత పునర్విమర్శ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి తార్నాక సంక్షేమ సంఘం వద్ద ఓటర్ల జాబితాను పరిశీలించిన మురారి స్మితా గౌడ్..

# బెంగాల్‌లో బీజేపీ అఖండ విజయంపై హర్షం



తొర్రూరు, మే 4 వాయిస్ టుడే : సోమవారం విడుదలైన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బీజేపీ బెంగాల్, అసోం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో అఖండ విజయం సాధించిన సందర్భంగా బీజేపీ తొర్రూరు అర్బన్ మరియు రూరల్ మండలం అధ్యక్షులు పైండ్ల రాజేష్, మరియు గట్టు రాంబాబు ల ఆద్వర్యంలో సోమవారం సాయంత్రం తొర్రూరు పట్టణంలో స్థానిక గెస్ట్ హౌస్ సెంటర్ వద్ద బాణాసంచాలు కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు చేయడం జరిగింది. ఈ సందర్బంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేసి బెంగాల్, అసోం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో ప్రజలు బీజేపీ కి అఖండ విజయం అందించారని తెలిపారు.బెంగాల్ లో ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఓట్లు వేసి మమతా బెనర్జీని రాక్షస పాలనను అంతం చేసి బీజేపీ కి అధికారం అప్పగించారని,గత కొన్ని ఏళ్లుగా ఎందరో బీజేపీ మరియు సంఘ్ పరివార కార్యకర్తల పోరాటం, త్యాగం ఫలితంగా నేడు బెంగాల్ లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, నరేంద్ర మోడీ గారి పై బెంగాల్ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని వమ్ము చేయకుండా బెంగాల్ అభివృద్ధికి చిత్త శుద్ధి తో బీజేపీ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.బెంగాల్ లో బీజేపీ శ్రేణులు చేసిన పోరాటాన్ని స్పూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో తెలంగాణ లో కూడా కమలం జెండా ఎగురవేసే విధంగా బీజేపీ శ్రేణులు అహర్నిశలు శ్రమించి పని చేస్తారని తెలిపారు.నరేంద్ర మోడీ గారి నాయకత్వం ఈ దేశానికి శ్రీరామరక్ష అని మరోసారి నిరూపిత మైంది అని, బీజేపీ జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ ప్రసాద్ గారి సొంత గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయడం వారికి ఘన నివాళి అని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు అలిసేరి రవిబాబు,మండల ప్రధాన కార్యదర్శులు నడిగడ్డ సందీప్,గుగులోత్ భాస్కర్,అమ్మాపురం ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్,గడల శేఖర్,దూకుంట్ల విజయ, వెలగపూడి శోభా రాణి,సిహెచ్.విజయ్ కుమార్,గుండా సురేష్,గట్ల భరత్,గంధం రాజు,కొండపల్లి శ్రీను,బండి శ్రీనివాస్, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.



## నాలుగు రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం

### -- ప్రశాంత్ నగర్‌లో విజయోత్సవాలు

కూకట్‌పల్లి: మే 4(వాయిస్ టుడే): దేశవ్యాప్తంగా నాలుగు రాష్ట్రాల్లో బీజేపీ విజయ దుందుభి మోగించిన సందర్భంగా, కూకట్‌పల్లి ప్రశాంత్ నగర్ డివిజన్‌లోని ప్రశాంత్ నగర్‌లో స్థానిక నాయకులు ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రటరీ యంజాల పద్మయ హాజరై నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దిలీప్ కుమార్, మల్లేష్, సాయికుమార్, ఈశ్వర్, రాజు, కల్పన, విలన్ అర్జున్, కృష్ణ, సాగర్, రిపీట్ రాజు, జైహింద్ సాగర్ తదితరులు పాల్గొని పార్టీ విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ, ఈ విజయాలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు ప్రజలు ఇచ్చిన మద్దతుగా పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు సేవ చేయడంలో బీజేపీ ముందుంటుందని తెలిపారు.



## మల్లాపూర్‌లో సీసీ కెమెరాల అవగాహన సదస్సు

### ప్రజలు తమ భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: డీ ఐ మాన్‌సింగ్

నాచారం (వాయిస్ టుడే): మల్లాపూర్‌లో బ్రహ్మాపూర్ కాలనీ సీసీ కెమెరాల అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మాన్‌సింగ్ మరియు ఎస్ఐ మైబెల్లీ పాల్గొన్నారు. ప్రజలు తమ భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తూ సమావేశం నిర్వహించారు. అలాగే, సీసీ కెమెరాల ద్వారా నేరాలను నివారించడం, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడం, మరియు కాలనీలో భద్రతను మరింత మెరుగుపరచడం ఎలా సాధ్యమవుతుందో వివరించారు.



## నాచారం పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం

నాచారం (వాయిస్ టుడే):బక్రీద్ పండుగ సందర్భంగా నాచారం పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి నాచారం మరియు మల్లాపూర్ పీస్ కమిటీలకు చెందిన ప్రముఖ పెద్దలు మరియు సభ్యులు హాజరయ్యారు. సమావేశాన్ని నాసా ధనంజయ్ నిర్వహించారు. పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మాన్ సింగ్, ఎస్ఐలు మైబెల్లీ మరియు ప్రభాకర్ రెడ్డి, మహిళా ఎస్ఐ విజయ పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనకు బీఎస్పీ అధికారమే మార్గం

### బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్



తొర్రూరు, మే 4 వాయిస్ టుడే : మహాత్మా గౌతమ బుద్ధుడు, జ్యోతిరావు పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, కాన్షీరాం కలలుగన్న సమసమాజ స్థాపన సాధించాలంటే వారి సిద్ధాంతాలను అమలు చేసే బహుజన సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం అవసరమని బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ అన్నారు. రాష్ట్రంలోని మేధావులు, విద్యావంతులు, రైతులు మరియు సామాజిక న్యాయాన్ని ఆకాంక్షించే ప్రజలు బీఎస్పీ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సోమవారం తొర్రూర్‌లోని ఆర్కె లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో ప్రముఖ న్యాయవాది, అంబేద్కరిస్ట్ ఆర్కె మౌర్య ఘణపురంతో ఆయన సమావేశమై భవిష్యత్ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కలిసి పనిచేయాలని కోరగా, ఆర్కె మౌర్య అందుకు సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు దయానంద్, పైసా శ్రీకాంత్, రవి, నాగరాజు, అశోక్, లక్ష్మణ్, శ్వేతశ్రీ, సౌమ్య, రజిత, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.




## బిల్డర్ వేముల సత్యమూర్తిని సన్మానించిన పోపా

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 04 : ఇటీవల బిల్డర్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక కాబడిన వేముల సత్యమూర్తి ని వరంగల్ పోపా (పద్మశాలి ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నాడు ఘనంగా సన్మానించారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిధి గా హాజరైనారు. కార్యక్రమం లో ఆమె మాట్లాడాతూ, వేముల సత్యమూర్తి చాలా కష్ట పడి క్రమశిక్షణతో ఏదిగాడని, పారిశ్రామిక వేత్తలకు అయన ఆదర్శమని ఆమె అన్నారు. ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ వేముల సత్యమూర్తి బిల్డర్ గా జాతీయ స్థాయిలో వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక కావడం వరంగల్ నగరానికి గర్వకారణం అని అన్నారు, పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ, పద్మశాలి బిడ్డ జాతీయ స్థాయి లో ఉన్నత శిఖరము చేరుకోవడం పద్మశాలిలకు గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమం లో పోపా జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్, అనుబంధ అధ్యక్షులు మాటేటి సంతోష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోషికొండ సుధాకర్, మాటేటి అశోక్ కుమార్, గుండేటి సతీష్, జర్నలిస్ట్ ప్రతినిధులు గడ్డం కేశవమూర్తి, వేముల సదానందం, మెండు రవీందర్, పద్మశాలి ప్రతినిధులు వేయిగాండ్ల రమేష్,రాజేందర్, దుస్సా శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## కూకట్‌పల్లిలో నూతన జోనల్ కమిషనర్‌కు కాంగ్రెస్ నేతల మర్యాదపూర్వక భేటీ

కూకట్‌పల్లి: మే 4(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నూతన జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్‌ను సోమవారం స్థానిక కార్యాలయంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ఉపాధ్యక్షుడు బండి రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ మయాంక్ సింగ్‌కు పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మయాంక్ సింగ్ నాయకత్వంలో కూకట్‌పల్లి జోన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి వేగం వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, తూము వేణు, గాలి బాలాజీ, కొప్పిశెట్టి దినేష్, తూము సంతోష్, లక్ష్మయ్య, నారాయణ, రంగమోహన్, సాయితులసి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఆహ్వానం

నాగారం, మే 4 (వాయిస్ టుడే): కీసర మండలం రాంపల్లిదాయర వెంకలోనిగుట్టలోని హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకు జరగనున్న శ్రీవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రముఖులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వాకిటి రామకృష్ణ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులను ఆలయ కమిటీ సభ్యులు కలిసి ఆహ్వానించారు. ఈ మహోత్సవాలను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# సనాతనధర్మం ఆచరణీయం

### శ్రీశ్రీశ్రీ సద్గురు మహాదేవ్ స్వామీజీ

### వైభవంగా హిందూ ధర్మ సమ్మేళనం



తొర్రూరు, మే 4 వాయిస్ టుడే : సనాతన ధర్మం ఆచరణీయమని శ్రీశ్రీశ్రీ సద్గురు మహాదేవ్ స్వామీజీ అన్నారు ఆదివారం రాత్రి పట్టణంలో హై స్కూల్ ఆవరణలో హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కుందురూ రాజేందర్రెడ్డి అధ్యక్షతన హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సమ్మేళనంలో స్వామిజితో పాటు ప్రధానవక్తగా తెలంగాణ ప్రాంత కుటుంబ ప్రబోధన్ సహ సంయోజ క్ మాచిరాజు రత్నాకర్ మహిళా వక్తగా సంకేపల్లి కీర్తన రెడ్డి లు పాల్గొని మానవత వివరాలు సామాజిక అంశాలను ప్రబోధించారు. స్వామీజీ మాట్లాడుతూ ప్రస్తుతం హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్క హిందువు ఐక్యతగా ముందడుగు వేయాల్సిన అవసరం ఉందన్నారు యువత ప్రస్తుతం ఉన్న సెల్ వాడకంతో కాలాన్ని వృధా చేస్తున్నారని ఆయా మతాల్లో వారి వారి ధర్మాన్ని ఆచరిస్తారని హిందూ ధర్మం లో ఉన్నవారు తమ పిల్లలకు ఇప్పటినుండే కుటుంబ విలువలు సమాజంలో మంచి జీవనంపై అవగాహన కల్పిస్తూ సాంప్రదాయాలను సంస్కృతిని ఆచరించాలని వెల్లడించారు ప్రపంచంలో భారత దేశంలో ఎంతో ఉన్నత స్థానం ఉన్నదని భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ఇతర దేశాలలో ఎంతో చక్కగా ఆచరిస్తున్నారని కానీ ప్రస్తుతం ఉన్న యువత హిందూ ధర్మాన్ని ఆచరించడం లేదని పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడుతూ చరిత్ర పడుతున్నారని ఇందుకు కారణం వారి తల్లిదండ్రులని ఇప్పటికైనా హిందూ ధర్మం అంటే ఏమిటి అని రాబోయే ప్రశ్నించాల్సిన దుస్థితి రాకుండా తమ పిల్లలకు భారత ఇతిహాస గ్రంధాలపై అవగాహన కల్పించాలని అన్నారు. మిగతా మత ధర్మాలలో వారి వారికి ఉన్నటువంటి గ్రంథాలపై చిన్నప్పటినుంచి అవగాహన కల్పిస్తారని కానీ హిందూ ధర్మం లో ఉన్న వారు వాటిపై తమ కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు ప్రస్తుతం ఉన్న సాంకేతికతను ఉపయోగించుకొని సామాజిక మాధ్యమంలో దురలవాటుకు లోను కాకుండా ప్రతి హిందూ బంధువు మన ధర్మాన్ని కాపాడాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని చెప్పారు. స్వామీజీ ప్రసంగించినంత సేపు వచ్చినటువంటి హిందూ బంధువులు ఎంతో శ్రద్ధగా ఆలకించారు. అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కు చిదురాల నవీన్ సహకరించారు. ఈ కార్యక్రమంలో కుమార్ ,రాజు, శివ రావు, కాకిరాల హరి ప్రసాదరావు, హిందూ సమ్మేళన సమితి తొరూరు బాధ్యులు గుజరాతి శివకుమార్, ఇమ్మడి రాంబాబు, గంధసిరి వెంకన్న, ప్రొద్దుటూరు రుద్రదేవ్, హరిబాబు ,సురేందర్, సోమయ్య గౌడ్ ,వెంకటేశ్వర్లు, మచ్చ సురేష్ ,తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సుమారు 2000 మందికి పైగా పాల్గొన్నారు. సమ్మేళనం పాల్గొన్న హిందూ బంధువులకు సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.




## గాంధీ భవన్‌లో కాంగ్రెస్ సంబురాలు

హైద్రాబాద్ మే 4: కేరళ ఎన్నికలలో.... కాంగ్రెస్ పార్టీ కుటమీ ఘన విజయం సాధించిన నేపథ్యం లో జరుపుకున్నారు.మెట్టు సాయికుమార్ చైర్మన్ ఫిషరిస్.. నేతృత్వం లో గాంధీ భవన్ లో బాణా సంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్బంగా మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ.. డా,,బి. ఆర్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం ఉన్నంత వరకు,ప్రజాస్వామ్యం ఉన్నంత మేరకు బీజేపీ కలలు కంటున్న కాంగ్రెస్ ముక్తా భారత్ అసాధ్యం.. ప్రజాస్వామ్యాలకు వేదిక అయిన కాంగ్రెస్ పార్టీ దేశంలో మళ్ళీ అధికారంలోకి వస్తుంది.. బీజేపీ విభజన పేరుతో మతతత్వం పేరుమీద రాజకీయాలు చేయడమే శాశ్వతం అనుకుంటున్నారు.. ప్రజాస్వామ్యం తప్పకుండా గెలుస్తుంది. కేరళలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం పట్ల కేసి వేణుగోపాల్ నాయకత్వంలో సతీషన్ , చేణితలకు అభినందనలు తేలిపారు.

వాయిస్
హైదరాబాద్
మంగళవారం 5 మే 2026

# వేసవి ముంగిట ఎంపీ రఘురాం రెడ్డి వరాల జల్లు





**చల్ల నాగార్జున రెడ్డి**
జిల్లా అధ్యక్షుడు

**బాశెట్టి వెంకటేశ్వర్లు**
జిల్లా ప్రధాన కార్యదర్శి

**మచ్చిక వెంకటేశ్వర్లు**
జిల్లా కోశాధికారి

## వడుప్సా వరంగల్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన చల్లా నాగార్జున రెడ్డి

**– ప్రధాన కార్యదర్శిగా బాశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా మచ్చిక వెంకటేశ్వర్లు ఎన్నిక**

వరంగల్,( వాయిస్ టుడే) మే 04( వడుప్సా (ట్రస్మా) వరంగల్ జిల్లా నూతన అధ్యక్షునిగా చల్లా నాగార్జున రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బాశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా మచ్చిక వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. నగరంలోని రంగశాయిపేటలో గల విజ్ డమ్ హైస్కూల్ లో జిల్లా అధ్యక్షుడు చల్లా నాగార్జున రెడ్డి అధ్యక్షతన ఆదివారం సాయంత్రం వడుప్సా వరంగల్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. అనంతరం ఎన్నికల పరిశీలకులు ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెమురుగొమ్ముల రమేష్ రావు సమక్షంలో ఎన్నికల కన్వీనర్ ఎస్ కొమురయ్య, కో–కన్వీనర్ పి వెంకట్ రెడ్డి లు 2026–2028 సంవత్సరానికి గాను ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్ష పదవికి 3, ప్రధాన కార్యదర్శి పదవికి 2, కోశాధికారి పదవికి 3 నామినేషన్లు వచ్చినవి. పోలింగ్ జరిగిన తర్వాత పోలైన ఓట్లను లెక్కించగా వెలవడిన ఫలితాలలో నూతన కమిటీకి జిల్లా అధ్యక్షునిగా చల్లా నాగార్జున రెడ్డి (విద్యోదయ హై స్కూల్, నెక్కొండ), ప్రధాన కార్యదర్శిగా బాషెట్టి వెంకటేశ్వర్లు (సన్ రైజ్ గ్రామర్ స్కూల్, వరంగల్), కోశాధికారిగా మచ్చిక వెంకటేశ్వర్లు (శ్రీ రత్న విద్యాలయం, మొండ్రాయి) విజయం సాధించారు. అనంతరం వారిచే ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికైన నూతన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు మాట్లాడుతూ మాపై నమ్మకముతో మాకు ఓట్లు వేసి గెలిపించిన కరస్పాండెంట్లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన నూతన కమిటీ పిఎస్టీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భూపాల్ రావు, సమ్మిరెడ్డి, ఎంక్యూఏ బేగ్, కమలాకర్ రావు, జిల్లా నాయకులు చంద్రారెడ్డి, రాంపెల్లి రవి, సూర్యనారాయణ, రాజేందర్, రాధాకృష్ణ, అశోక్, డివిజన్ అధ్యక్షులు పాశికంటి రమేష్, సింగారపు రాజు, ఎర్రబెల్లి హరి కుమార్, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 120 మంది కరస్పాండెంట్లు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రెస్ క్లబ్ ప్రారంభం

**ప్రజల సమస్యలకు వేదికగా నిలుస్తామని అధ్యక్షుడు ప్రభాకర్ హామీ**

ఖమ్మం, మే 4(వాయిస్ టుడే ): ఉమ్మడి ఖమ్మం జిల్లా యూనియన్ కేంద్ర కార్యాలయం ఆధ్వర్యంలో ఖమ్మం బ్రాంచి ఆఫీస్‌లో ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. గట్టయ్య సెంటర్‌లో మహారాష్ట్ర బ్యాంక్ భవనం రెండవ అంతస్తులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రముఖులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవాన్ని ప్రముఖ అతిథి పువ్వాళ్ల నాగేంద్రకుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు టి. సంతోష్ చక్రవర్తి కూడా పాల్గొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన టీజేఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్‌ను ప్రజల సమస్యలకు వేదికగా మార్చి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ నరేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి ఎండీ ఫస్సిద్దిన్, కార్యదర్శి వీఆర్‌కే వెంకటరాజు కేశిరాజు, జాయింట్ సెక్రటరీ సాల్మన్ శ్రీనివాస్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పీ వెంకటేశ్వర్లు, కోశాధికారి ప్రణీత్ కుమార్, ఈసీ మెంబర్ రావెళ్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నేలకొండపల్లి టీజేఎంయూ జిల్లా కార్యదర్శి వీరభద్రం, పాలేరు నియోజకవర్గ అధ్యక్షుడు రామకృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం స్టేట్ ఈసీ మెంబర్ సామల ప్రవీణ్, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, అపర్ణ, అశ్వారావుపేట ఉదయ్ రాఘవేంద్ర తదితరులు హాజరయ్యారు. కార్యక్రమం సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, ప్రధాన కార్యదర్శి ఎండీ ఫస్సిద్దిన్ జర్నలిస్టులకు మిఠాయిలు పంచిపెట్టారు. ప్రెస్ క్లబ్ ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తుందని, సామాన్య ప్రజల ప్రెస్ మీట్‌కు రూ.600, కమర్షియల్ కార్యక్రమాలకు రూ.1000 వసూలు చేయనున్నట్లు తెలిపారు. బాధిత ప్రజల సమస్యలను ఈ వేదిక ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా పని చేస్తూ సమాజానికి సేవ చేయాలని నాయకులు పిలుపునిచ్చారు



## జిల్లాలో ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ

గంభీరావుపేట, మే 04, (వాయిస్ టుడే); మంగళవారం రోజున గంభీరావుపేట మండలం లో ఉప ముఖ్యమంత్రి,మంత్రుల బృందం పర్యటన నేపథ్యం లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లురాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. పర్యటన దృష్ట్యా గంభీరావుపేట మండలం లో ఏర్పాట్లను, హెలిప్యాడ్ ను ఎస్పీ స్వయంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, ఎల్లారెడ్డిపేట సి.ఐ వెంకటేష్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఎస్.ఐ అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రూ. 34.40 లక్షలఠ ఎంపీ లాడ్స్ నిధులు మంజూరు

ఖమ్మం,మే 4( వాయిస్ టుడే ): భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల పరిధిలోని పలు మండలాల్లో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి నడుం బిగించారు. ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా తన ఎంపీ లాడ్స్ నిధుల నుంచి రూ.34.40 లక్షలతో కొత్త చేతిపంపుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ఏడాది మార్చిలోనే పలుచోట్ల చేతిపంపులు ఏర్పాటు చేయించగా.. 2025–26 ఆర్థిక సంవత్సర నిధులతోనే సత్తుపల్లి, మధిర, పాలేరు, వైరా, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 20 మండలాల్లో ఈ పనులను చేపట్టేందుకు జిల్లా యంత్రాంగానికి ఆయన ఆదేశాలు జారీ చేశారు.

**మండలాల వారీగా నిధుల కేటాయింపు ఇలా..**

ఉభయ జిల్లాల వ్యాప్తంగా మొత్తం 20 మండలాల్లో చేతిపంపుల ఏర్పాటు పనులను చేపట్టనున్నారు. ఏన్కూరు



మండలంలో అత్యధికంగా 6 చేతిపంపుల కోసం రూ.4.80 లక్షలు మంజూరు చేయగా, లక్ష్మీదేవిపల్లి మండలంలో 5 చేతిపంపుల కోసం రూ. 4 లక్షల నిధులను కేటాయించారు. సింగరేణి మండలంలో 4 పంపులకు రూ. 3.20 లక్షలు, చంచుపల్లి, సుజాతానగర్, అశ్వారావుపేట మండలాల్లో 3 చేతిపంపుల చొప్పున ఒక్కో మండలానికి రూ.2.40 లక్షల నిధులు అందనున్నాయి.

అదేవిధంగా వైరా, బోనకల్, మధిర, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, దమ్మపేట మండలాల్లో ఒక్కో మండలంలో రెండేసి చేతిపంపుల చొప్పున రూ. 1.60 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. ఇక కొణిజర్ల, ముదిగొండ, తల్లాడ, నేలకొండపల్లి, ఎర్రుపాలెం, కల్లూరు, కొత్తగూడెం, చంద్రుగొండ మండలాల్లో ఒక్కో చేతిపంపు ఏర్పాటుకు రూ. 80 వేల చొప్పున నిధులను కేటాయించారు. ఈ నిధులన్నీ కూడా గ్రామీణ నీటి సరఫరా విభాగం (=ఔా) ద్వారా ఖర్చు చేయనున్నారు.

**యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి: ఎంపీ రఘురాం రెడ్డి**

ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మొత్తం 43 పనులకు వెంటనే పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు చేయాలని ఎంపీ రఘురాం రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. వేసవి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా..ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలు, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో నీటి సమస్య తలెత్తకుండా ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## అకాల వర్షాలతో రైతులకు భారీ నష్టం

**ధాన్యం కొనుగోలు, ఎగుమతుల్లో జాప్యం తగదు**

**పంట నష్ట పోయిన రైతులకు తక్షణ నష్ట పరిహారం అందించాలి: మాజీ ఎంపీ నామ**



ఖమ్మం, మే 4( వాయిస్ టుడే ): ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదివారం సాయంత్రం వీచిన ఈదురు గాలులు, అకాల వర్షంపై బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు జాప్యం వల్ల కల్లాల్లో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం, మొక్కజొన్న అలాగే ఉండిపోయాయని, కొన్ని చోట్ల పట్టాలు అందుబాటులో లేక ధాన్యం తడిసిపోయిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితి లేదని, నాడు కేసీఆర్ కొనుగోలు కేంద్రాలు అధిక సంఖ్య లో ఏర్పాటు చేయడంతో పాటు, ఖమ్మం జిల్లా బోనకల్‌లో అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాలను స్వయంగా పరిశీలించి నాటి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించారని గుర్తు చేశారు. నేడు అనేక చోట్ల పంటను కోసి కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్నపై కప్పిన పట్టాలు గాలికి లేచి పోవడంతో వర్షాలకు తడిసి రైతులకు భారీ నష్టం వాటిల్లిందని నామ పేర్కొన్నారు. అలాగే కాంటాలు వేసి ఉన్న బస్తాలు ఎగుమతి చేయకుండా అలాగే ఉంచడంతో అవి కూడా తడిసిపోయాయని గ్రామానికి చెందిన రైతులు తెలిపారన్నారు. ముఖ్యంగా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో కొందరు చెత్తకు నిప్పు పెట్టగా, అవి పక్కనే ఉన్న పొలాలకు వ్యాపించి కాంటాలు వేసిన వందలాది క్వింటాళ్ల మొక్కజొన్న బస్తాలు, మొక్కజొన్న కంకులు దగ్ధమయ్యాయని తెలియజేశారు. అదే గ్రామం లో మేతకు వెళ్లిన గొర్రెలు మంటల్లో గాలి ఆడక చనిపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు తగిన సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణ పరిహారం ప్రకటించాలని, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. రైతులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల్లో రైతులు పంట నష్టపోయినట్లు సమాచారం వస్తోందని పేర్కొన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ధైర్యంగా ఉండాలని నామ సూచించారు.

## వేములవాడలో శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న కరీంనగర్ జిల్లా కలెక్టర్



వేములవాడ, మే 04, (వాయిస్ టుడే); రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ కి ఆలయ అర్చకులు, వేద పండితులు సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి మండపంలో కలెక్టర్ గారికి స్వామి–అమ్మవార్ల శేషవస్త్రం, లడ్డు ప్రసాదం, ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జి. అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కొదురుపాకలో ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన

**ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**కొదురుపాకలో సంతరించుకున్న ఆధ్యాత్మిక శోభా**

బోయినపల్లి మే 4 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక ఆర్ అండ్ ఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన దేవాలయాలలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వేదా ఆశీర్వచనం అందించారు. మూడవరోజు సర్పంచ్ కత్తెర పాక మంజుల సుధాకర్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి,పార్వతి రాజేశ్వర స్వామి, శివ పంచాయతనం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం కల్యాణాన్ని వేద పండితుల మంత్రులకు మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కత్తెరపాక మంజుల సుధాకర్ లు తెలిపారు, విగ్రహ ప్రతిష్ట తో పాటు నవగ్రహాలు,ధ్వజ స్తంబాలు,ద్వారపాలకులు,జయ విజయములు, శృంగి, బృంగి దేవత మూర్తుల విగ్రహలను ప్రతిష్టించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారలను దర్శించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కత్తెరపాక మంజుల సుధాకర్, కాంగ్రెస్ నాయకులు జోగినపల్లి వెంకట రామారావు, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, నాయకులు బాలగోని శ్రీనివాస్, నాగుల వంశీ, శాలివాహన శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారం పై దృష్టి సారించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రజావాణికి 220 దరఖాస్తుల రాక**

**డివిజన్ స్థాయి లో ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి**

సిరిసిల్ల,మే 04 (వాయిస్ టుడే): ప్రజావాణి అర్జీలపై అధికారులు దృష్టి సారించి, పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియం లో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 220 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో నేటి నుండి డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ గరిమఅగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రతీ సోమవారం ఆర్డీఓ లు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రతీ సోమవారం నిర్వహించే డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి దిశగా మెగా జాబ్ మేళా

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

ఖమ్మం, మే–04( వాయిస్ టుడే ): నిరుద్యోగ యువతకు ఉపాధి దిశగా మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూలి జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఐటీ, ఫార్మసీ, బ్యాంకింగ్, మాన్యుఫ్యాక్చరింగ్, మార్కెటింగ్, తదితర రంగాలకు చెందిన 80 కంపెనీలు పాల్గొని సుమారు 3200 పైగా ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు మే 23న నియామక పత్రాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగ యువత ప్రైవేట్ ఉద్యోగాలను నిర్లక్ష్యం చేయకూడ దని స్పష్టం చేశారు. మన లక్ష్యాలపై దృష్టి ఉంచుకుంటూనే ప్రస్తుతం లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎక్కువ కాలం




నిరుద్యోగిగా ఉండకుండా, ప్రారంభంలో వేతనం తక్కువగా ఉన్నప్పటికీ ఉద్యోగాన్ని స్వీకరించి అనుభవాన్ని సంపాదించుకోవాలని తెలిపారు. ప్రైవేట్ రంగంలో అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, నిరంతరం నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటూ ఉండాలని సూచించారు. తనకు తెలిసిన ఒక వ్యక్తి 12 వేల వేతనంతో ఉద్యోగాన్ని ప్రారంభించి 8 సంవత్సరాల్లో లక్షల్లో సంపాదిస్తున్నారని ఉదాహరణగా పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి మనకు ఇతర లక్ష్యాలు ఉన్నప్పటికీ ఇలాంటి అవకాశాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఉద్యోగం ప్రారంభిస్తే ఆత్మవిశ్వాసం పెరిగి భవిష్యత్ లక్ష్యాలను సాధించేందుకు దోహద పడుతుందని, అలాగే విలువైన అనుభవం కూడా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్, డీట్, జిల్లా అధికారులు, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఈడిఎం దుర్గాప్రసాద్, డిఫెన్స్ అకాడమీ ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశం



ఖమ్మం, మే-04( వాయిస్ టుడే ): పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు వాకాటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొనగా, ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిమంత్రులు మాట్లాడుతూలి పిపిసి కేంద్రాలకు మొత్తం 21.34 లక్షల మెట్రిక్ టన్నుల వరి చేరగా ఇప్పటి వరకు 13.32 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసినట్లు తెలిపారు. వరిని తక్షణమే కొనుగోలు చేయాలని, హమాలి, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల తడిసిన వరిని వెంటనే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు.

రైతులకు వాతావరణ హెచ్చరికలను నిరంతరం అందించాలని, జిల్లా స్థాయిలో తగినంత టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని పిపిసి కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోళ్లు వేగవంతం చేయాలని సూచించారు. మెరుపు,వానల సమయంలో రైతులు కరెంట్ స్తంభాలు, పెద్ద చెట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం లిజిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించిలి ఎఫ్ఏక్యూ వరి తక్షణమే లిఫ్టింగ్ చేయాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు ఎలాంటి ఆలస్యం లేకుండా సమయానికి పూర్తి చేయాలని, గన్నీ బ్యాగుల కొరత లేకుండా అవసరానికి అనుగుణంగా నిల్వలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. రైతులు గన్నీ బ్యాగులు తీసుకువస్తే వాటికి కూడా ప్రభుత్వం చెల్లింపులు చేస్తుందనే విషయాన్ని విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాకు 49 లక్షల గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, మిగతా అవసరాలకు ఇప్పటికే ఆర్డర్లు ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి పిపిసి కేంద్రంలో అవసరమైన నిల్వలు తప్పని సరిగా ఉండాలని ఆదేశించారు. హమాలీల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ట్రక్ షీట్లు సమయానికి జెనరేట్ చేయాలని, వరి నాణ్యతను నిరంతరం పరిశీలించాలని తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో ట్రాక్టర్, హమాలి చార్జీలపై పిపిసి కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిపిఓ శ్రీనివాస్, డిఆర్డిఓ శ్రీరామ్, డిసిఓ, ఆర్టీఓ, వ్యవసాయ, మార్కెటింగ్, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయ దుందుభి

### బోయినపల్లిలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు



బోయినపల్లి మే 4 (వాయిస్ టుడే ప్రతినిధి) : ఐదు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన శుభ సందర్భంగా, బోయిన్పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో టపాసులు పేర్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పారశు మాట్లాడుతూ.. "దేశ ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలన, జాతీయ భావజాలానికి మద్దతు తెలుపుతూ మళ్లీ మరోసారి భారతీయ జనతా పార్టీకి ఘన విజయం అందించారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో వచ్చిన ఈ విజయాలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి, పార్టీ శ్రమకు నిదర్శనం. ఇది కేవలం ఎన్నికల విజయం మాత్రమే కాదు --- దేశంలో జాతీయవాదం, అభివృద్ధి రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన మద్దతు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా, ఇంకా మరింత కృషి చేస్తూ ప్రతి వర్గానికి న్యాయం చేసే సంకల్పంతో పార్టీ ముందుకు సాగుతుంది.

బోయిన్పల్లి మండలంలోని ప్రతి కార్యకర్త ఈ విజయాన్ని తమ విజయంగా భావిస్తూ, పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని కోరుతున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కమిటీ సభ్యులు ఉదారి నరసింహ చారి , మండల ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్ మెరుపుల గంగాధర్ గౌడ్ , మాజీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, స్థంబంపెల్లి సర్పంచ్ బొంగుని అశోక్ గౌడ్ , బూరుగుపల్లి సర్పంచ్ పెంచాల సౌమ్య మహేష్ , మండల ఉపాధ్యక్షులు ఇల్లందుల బాలయ్య ,పసికాంతి వెంకటేశం, అన్నేమల్ల మోహన్ బాబు, కందారపు వెంకటేష్ , మోర్చా అధ్యక్షులు శరత్ చంద్ర రెడ్డి, తిప్పర వేణి శ్రీనివాస్, సుంకపాక ప్రభు, సీనియర్ నాయకులు స్వామి కుమార్ , హరీష్ , భాస్కర్ రెడ్డి, సింగర్ వెంకటేష్, శేఖర్ , నిఖిల్ , చంద్రయ్య, కట్ట విజయ్, ముసుగు విజయేందర్ రెడ్డి, మామిడి శెట్టి శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతులకు వ్యవసాయంపై అవగాహన

బోయినపల్లి మే 4 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా మే 4 నుండి మే 9 వరకు రైతు వారము గా వ్యవసాయ మరియు అనుబంధ శాఖల వారీగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా మొదటి రోజు సోమవారం మండలం లోని 4 రైతువేధికలలో నేల ఆరోగ్యం, సమతుల ఎరువుల వాడకం, ప్రకృతి వ్యవసాయం, వినియోగదారులు కోరుకునే వరి సన్నాల సాగు మొదలైన అంశాలపై రైతులకి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే నేల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తానంటూ రైతులతో ప్రతిజ్ఞ చెపించడం జరిగింది. భూసారపరీక్ష కొరకు మట్టి నమూనా ఎలా తీయాలో రైతులకు వివరించి, ఒక వీడియోని రైతులకి చూపించి, ఎలా తీయాలో ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు, రసాయన ఎరువులు గురించి వివరించి వాటి వినియోగం ఎలా చేయాలో సమగ్ర ఎరువుల యాజమాన్యం వివరించడం జరిగింది. మార్చి నెల లో తీసి పంపించిన మట్టి నమూనా పరీక్షా విశ్లేషణ పత్రం రైతుకి అందచేసి, దానిని వివరించడం జరిగింది. అలాగే పౌరసరఫరాల శాఖ నుండి వినియోగదారులకి అందించే సన్న బియ్యం లో ఎక్కువగా ఉండే సన్నాల రకాలను, ప్రభుత్వం కొనుగోలు చేసి బోనస్ అందించే రకాలైన దీజ్ 5204, =చీ= 15048, ఝఱంతీఅతీఝఎ, ఎమీ సోనా, ఖచీవీ 1638, జీ+ూ -384, జీ+ూ 1798, ఔ+ూ 44 మొదలైన రకాలు వేసుకొమ్మని రైతులకి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రణీత, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీదేవి, రవళి, లక్మన్, రజిత, వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ శ్రీ ్రా.రమణ గారు, తడగొండ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గారు పాల్గొన్నారు.

# కాకతీయ గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయం!

## ఎంపీ రఘునందన్‌రావు



ఖమ్మం, మే 4.( వాయిస్ టుడే ): జిల్లాలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రులు ఘోరంగా విఫలమయ్యారని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఖమ్మం నగరంలో సోమవారం రెస్ట్ ఇన్ హోటల్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయన మాట్లాడుతూ.. జిల్లాకు ముగ్గురు కీలక మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా రైతుల కన్నీళ్లు తుడిచే నాథుడే లేడన్నారు. మరోవైపు దేశ రాజకీయాల్లో బీజేపీ అప్రతిహత విజయాలతో దూసుకుపోతోందని, దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాల్లో విస్తరించిన ఎన్డీఏ హవా.. త్వరలోనే తెలంగాణలోనూ కనిపిస్తుందని స్పష్టం చేశారు. అంగ, వంగ, కళింగ రాజ్యాలతో పాటు కాకతీయుల గడ్డపై కాషాయ జెండా ఎగరడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ సాగిస్తున్న గూండాగిరీ, అరాచక పాలనకు వ్యతిరేకంగా బీజేపీ రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. తొమ్మిది నెలల గర్భిణిని బలితీసుకున్న అరాచక శక్తులను, బంగ్లాదేశ్ అక్రమ వలసదారులను అడ్డుకుంటున్న ఏకైక పార్టీ తమదేనన్నారు. నాడు కేవలం మూడు స్థానాలతో మొదలైన బీజేపీ ప్రస్థానం, నేడు బెంగాల్‌లో అధికారానికి చేరువవుతోందన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి నేడు దేశంలోని 22 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని, అసోం, పుదుచ్చేరిలలో అధికారాన్ని నిలబెట్టుకున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో తమిళనాడులో టీవీకే (విజయ్) పార్టీతో కలిసి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయడం, కేరళలో పాగా వేయడం తథ్యమన్నారు.

నిన్న మొన్న కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, తాను స్వయంగా పర్యటించి వాస్తవ పరిస్థితులు తెలుసుకున్నానని ఎంపీ రఘునందన్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను అడుగడుగునా దోచుకుంటున్నారని ఆరోపించారు. గన్నీ బ్యాగులు, ట్రిప్ షీట్లు ఇవ్వాలన్నా.. కాంటా వేయడానికి, లారీలు పంపడానికి యథేచ్ఛగా రైతుల నుంచి పైసలు వసూలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆరుగాలం శ్రమించిన రైతులు వడ్లు, మొక్కజొన్న రాశుల మీద పడి కన్నీరు పెడుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారన్నారు.దేశ ప్రగతికి అహర్నిశలు శ్రమిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో తెలంగాణలో ఎగరబోయేది కాషాయ జెండానే అని రఘునందన్‌రావు స్పష్టం చేశారు. మీడియా సమావేశం జరుగుతున్న హోటల్‌లో కావాలనే ఏసీలు, ఫ్యాన్లు నిలిపివేసి చీకట్లో ఉంచినా.. తమ కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని ఎవరూ దెబ్బతీయలేరని తేల్చిచెప్పారు. మే 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభ జరగనుందని, ఈ సభకు పార్టీ కార్యకర్తలు, ప్రజలు చీమల దండులా స్వచ్ఛందంగా కదిలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.



# స్వంత ఇంటి కల నిరుపేదలకు వరం

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయినపల్లి మే 4 (వాయిస్ టుడే ప్రతినిధి) : స్వంతింటి కల నిరుపేదలకు వరం అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం దుంద్రపల్లి లో కొడం శ్రీను మంజుల దంపతులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లో భాగంగా ఇంటిని నిర్మించుకోనీ గృహ ప్రవేశం చేయగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారి దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టించే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమణారెడ్డి, సర్పంచ్ జంగం అంజయ్యా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మర్లపేట సర్పంచ్ భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కోట్టపల్లి సుధాకర్ ,ఏఎంసి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఇష్టారాజ్యంగా మాట్లాడుతే ఊరుకోం

### అన్నిటినీ రాజకీయ కోణంలోనే చూస్తారా,విలువైన సూచనలు చేయరా

### పట్టణంలో జరిగిన దోపిడి ముఠాను కచ్చితంగా పట్టుకుంటాం

### కేటిఆర్ మాటలను తీవ్రంగా ఖండించిన ౚ మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సుడా చైర్మన్ కోమటిరెడ్డి

కరీంనగర్,మే 04(వాయిస్ టుడే): పట్టణంలో జరిగిన సంఘటనపై భాద్యత గల పదవిలో ఉన్న కేటీఆర్ విలువైన సూచనలు ఇవ్వాలే గాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఇష్టారాజ్యంగా మాట్లడమేంటని మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు.స్థానిక ఆర్అండ్ బి గెస్ట్ లో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ తో కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జువెల్లరీ షాపులో దొంగతనం జరుగుతేదాన్ని రాజకీయం చేయడమే లక్ష్యంగా పెట్టుకుని బిఆర్ఎస్ నాయకులు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని కేటీఆర్ బలుపు మాటలు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.దోషులను తప్పకుండా పట్టుకొని శిక్షిస్తామని గత బిఆర్ఎస్ పాలనలో ఎం జరిగిందో ప్రజలకు తెలుసని అవన్నీ చెప్పడానికి ఇది సమయం కాదని చెప్పుతలేమని మంథనిలో వామన్ రావు మరియు అతని భార్యను నడిరోడ్డుపై కత్తులతో నరికి చంపినప్పుడు మేము మీలాగా రాజకీయం చేయలేదని దోషులను శిక్షించాలని అన్నామని అదికూడా మీకు చేతకాలేదని మండిపడ్డారు.ఈ విలేకరుల సమావేశంలో వూట్కూరి వెంకటరమణ రెడ్డి,మోరపల్లి రమణరెడ్డి,పులి కృష్ణ,తిరుపతి రెడ్డి, కొరివి అరుణ్ కుమార్ పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ప్రజలకు భద్రత కరువు

### జ్యువెలరీ ఘటనపై కేటీఆర్ ఆగ్రహం

### జ్యువెలరీ దోపిడీ ఘటనలో గాయపడిన వారికి ఆసుపత్రిలో భరోసా

కరీంనగర్, మే 04(వాయిస్ టుడే): రాష్ట్రంలో శాంతి భద్రతల పర్యవేక్షణ కొరవడిందని ఇప్పటికైనా ప్రభుత్వం నిఘా వ్యవస్థలను పటిష్టం చేయాలని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కరీంనగర్‌లోని జ్యువెలరీ షాపులో దోపిడీ సమయంలో జరిగిన కాల్పుల ఘటనలో గాయపడిన సిబ్బందిని,మాజీ మంత్రి గంగుల కమలాకర్ తో కలిసి ఆయన ఆసుపత్రిలో పరామర్శించారు.గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న కేటీఆర్,వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. బాధితుల కుటుంబ సభ్యులను ఓదార్చుతూ ధైర్యం చెప్పారు.ఈ ఘటన చాలా దురదృష్టకరమని పేర్కొంటూ, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పోలీసులు నిందితులను త్వరగా పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నగరంలో భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చిన కేటీఆర్ ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబాలకు సరైన న్యాయం చేయాలని అన్నారు.ఈ ఘటనపై ఇప్పటికే ప్రజల్లో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో, కేటీఆర్ పరామర్శ రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,నాయకులు జీవన్ రెడ్డి, రవీందర్ సింగ్, చల్ల హరిశంకర్ పాల్గొన్నారు.

# రేవంత్ గేమ్ ఛేంజర్ కాదు.. తెలంగాణ లూటర్

**తెలంగాణ సొమ్మును దోచుకుని కేరళలో ఖర్చు చేశారు**

**3 రాష్ట్రాల్లో బీజేపీ గెలుపు మోదీ, అమిత్ షా,నితిన్ నబిన్ త్రిమూర్తుల విజయం**

**బెంగాల్‌లో జై బంగ్లా, జై శ్రీరాం నినాదాలు ఫలించాయి**

**కేటీఆర్,రేవంత్ చీకటి దోస్తులు**

**అందుకే కేటీఆర్ అవినీతి కేసులను అటకెక్కిస్తున్నారు**

**కరీంనగర్‌లో రేవంత్, కేటీఆర్‌లపై విరుచుకుపడ్డ కేంద్ర మంత్రి బండి సంజయ్**



కరీంనగర్, మే 04(వాయిస్ టుడే): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గేమ్ ఛేంజర్ కాదని,తెలంగాణ లూటర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు.తెలంగాణ సొమ్మును దోచుకుని కేరళ ఎన్నికల్లో ఖర్చు చేశారని మండిపడ్డారు.రేవంత్ గేమ్ ఛేంజర్ అయితే తమిళనాడు, పుదుచ్చేరి,అసోం రాష్ట్రాల్లోనూ ప్రచారం చేశారు కదా? అక్కడెందుకు గెలవలేదు?అని ప్రశ్నించారు.రేవంత్ గేమ్ ఛేంజర్ అయితే రాహుల్ గాంధీ పప్పు సుద్దేనా? అని ఎద్దేవా చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ 3 రాష్ట్రాల్లో గెలవడంపట్ల సంతోషం వ్యక్తం చేసిన బండి సంజయ్ ఇది త్రిమూర్తుల (మోదీ,అమిత్ షా, నితిన్ నబిన్)విజయమని అభివర్ణించారు.కాందిశీకుల భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కుమ్మక్కయ్యారని, త్వరలో ఆధారాలను బయటపెడతానంటూ మాజీమంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా తీవ్రంగా స్పందించారు.కేటీఆర్ 48 గంటలు టైమిస్తున్నా. నువ్వు మనిషివైతే ఆధారాలను బయటపెట్టు. లేకుంటే నువ్వు చీమకంటే హీనమైన వాడివని ఊరూవాడా ప్రచారం చేస్తా.నిన్ను కరీంనగర్ లో అడుగుపెట్టనీయబోను అని సవాల్ విసిరారు.కేటీఆర్ కు దమ్ముంటే బండి సంజయ్,కేటీఆర్ ఆస్తులపై విచారణ జరిపించేందుకు సిద్ధం కావాలని అన్నారు.కరీంనగర్ లోని తన కార్యాలయంలో మేయర్ కోలగాని శ్రీనివాస్,నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ 5 రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ కూటమి అస్సాం,బెంగాల్, పుదుచ్చేరి రాష్ట్రాల్లో విజయం సాధించడం సంతోషం.బీజేపీ సైద్ధాంతిక విజయమిది.అభివృద్ధి, జాతీయవాదానికి ఓటేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు.మోదీపట్ల ప్రజల నమ్మకం మరింత పెరిగిందనడానికి ఫలితాలే నిదర్శనం. డబుల్ ఇంజిన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మి ఓట్లేశారు.మోదీ,అమిత్ షా,నితిన్ త్రిమూర్తులు.ఇది త్రిమూర్తుల విజయం. 3 రాష్ట్రాల విజయం బీజేపీ కార్యకర్తలందరికీ స్ఫూర్తిదాయకం. కాంగ్రెస్ ముక్త్ భారత్ లక్ష్యానికి ఈ ఫలితాలు దోహదం.అస్సాంలో ఆత్మగౌరవం గెలిచింది.ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం చేస్తున్న క్రుషికి నిలువెత్తు నిదర్శనం. హిమంత బిశ్వశర్మపై కాంగ్రెస్ విష ప్రచారం చేసినా కాంగ్రెస్ అడ్రస్ లేకుండా పోయింది.పుదుచ్చేరిలో ఎన్డీఏ కూటమికి గతంకంటే ఎక్కువ సీట్లతో అధికారం చేపట్టబోతోంది.బెంగాల్ లో 200 సీట్లకుపైగా ఆధిక్యంలో బీజేపీ కొనసాగుతుండటం సంతోషం.బంగ్లాదేశ్ నుండి వచ్చిన చొరబాటుదారులతో గెలవాలని టీఎంసీ చూసింది.బీజేపీ కార్యకర్తలపై దాడులు చేశారు.వాళ్ల ఇండ్లను ధ్వంసం చేశారు.కేంద్ర హోంమంత్రిని గూండా అని దుష్ప్రచారం చేశారు. టీఎంసీ ఎన్ని అరాచకాలు చేసినా దాడులను ఎదుర్కొని పోరాడిన బీజేపీ కార్యకర్తల త్యాగాలు ఫలించాయి. రాష్ట్రపతి,ప్రధానిని అవమానించిన టీఎంసీని అక్కడి ప్రజలు చీత్కరించారు. మమతా బెనర్జీ మళ్లీ గెలుస్తుందని విశ్లేషకులు వేసిన అంచనాలన్నీ పటాపంచలయ్యాయి. జై బంగ్లా,జై శ్రీరాం నినాదాలు ఫలించాయి. అందరి అంచనాలు తారుమారు చేస్తూ హిందూ ఓటు బ్యాంకు ఏకమై బీజేపీని గెలిపించాయి.తమిళనాడు ఎన్నికల్లో గెలిచేందుకు ఉత్తరాది,దక్షిణాది అంటూ దేశాన్ని చీల్చే కుట్రలు చేశారు. స్టాలిన్, రేవంత్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా అక్కడి ప్రజలు చెంప చెళ్లుమన్పించారు.చివరకు స్టాలిన్ పోటీ చేసిన చోట కూడా ఓడించారు. కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేకుండా పోయింది. దేశాన్ని విభజించాలనుకుంటే ఏ విధంగా గుణపాఠం చెబుతారో తమిళనాడు ప్రజలు నిరూపించారు. కేరళలో కాంగ్రెస్ గెలిచినా ఇండీ కూటమి నిలువునా చీలిపోయింది. కేరళలో సీపీఎం,కాంగ్రెస్ మధ్య యుద్ధం జరిగింది.బెంగాల్ లో టీఎంసీ,కాంగ్రెస్ మధ్య తిరుగుబాటు జరిగింది.ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఒక్క రాష్ట్రం గెలిచినంత మాత్రాన సీఎం రేవంత్ రెడ్డి గేమ్ ఛేంజర్ అవుతారా? తమిళనాడు, పుదుచ్చేరి, అస్సాంలో కూడా ప్రచారం చేశారు కదా? అక్కడ ఓడిపోయింది కదా?ఏ సినిమా అయినా హిట్ అయితే ఐటమ్ సాంగ్ చేసినోళ్లు నావల్లే అనుకున్నట్లుంది. కేరళలో రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ,మల్లిఖార్జున్ ఖర్గే సహా 40 మంది స్టార్ క్యాంపెయిన్ చేశారు. రాహుల్ గాంధీ పప్పు సుద్దేనా రేవంత్ రెడ్డి గేమ్ ఛేంజర్ కాదు తెలంగాణ లూటర్. తెలంగాణ సొమ్మును దోచుకుపోయి కేరళలో ఖర్చు చేశారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇప్పటి వరకు 99 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. కాంగ్రెస్ పార్టీని ప్రజలు గుర్తించడం లేదు.రేవంత్ గేమ్ ఛేంజర్ అయితే కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఏమైంది?ఇంట్లో ఈగల మోత బయట పల్లకీ మోత అన్నట్లుంది రేవంత్ రెడ్డి వ్యవహారం.తెలంగాణలో 6 గ్యారంటీల అమలుకు దిక్కులేదు కానీ ఇక్కడ ప్రజల సొమ్ము తీసుకుపోయి కేరళలో ఖర్చు చేస్తున్నారు.కేసీఆర్ కూడా గతంలో ఇట్లనే చేశారు.కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్ కు పడుతుంది. దేశంలో కాషాయ గాలీ వీస్తోంది. అసోం నుండి బెంగాల్ కు కాషాయ గాలి వీచింది.బెంగాల్ నుండి తెలంగాణకు కాషాయ గాలి వీచడం ఖాయం. తెలంగాణలో కాషాయ జెండా రెపరెపలాడటం ఖాయం.ఈనెల 10న మోదీ సభను విజయవంతం చేయండి. ఆపరేషన్ సింధూర్ తరువాత తొలిసారి తెలంగాణకు పీఎం వస్తున్నరు. ప్రతి ఒక్కరూ పరేడ్ మైదానానికి రావాలని కోరుతున్నా. కేరళ, తమిళనాడులో బీజేపీ ఓడిపోయినా ఓట్ల శాతం పెంచుకుంది. ప్రభుత్వ వ్యతిరేకతవల్లే ఓడిపోయామని మమత చెప్పడం హాస్యాస్పదం.అసోంలో కూడా బీజేపీ ప్రభుత్వం ఉంది కదా మరి ఎట్లా గెలిచింది. కేటీఆర్ ను ముఖ్యమంత్రి చేయాలన్నది కేసీఆర్.అదే జరిగే హరీష్ రావు ఊరుకుంటారా? ఇప్పటికే కూతురు బయటకొచ్చి పార్టీ పెట్టారు.బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో మనుగడ ఉంటుందా? ఉండదా? అనేది ప్రశ్నార్థకమే.నేను రేవంత్ రెడ్డిని విమర్శించడం లేదని కేటీఆర్ చెప్పడం జోక్.కాందిశీకుల భూముల వ్యవహారంపై నాపై ఆరోపణలు చేస్తున్న కేటీఆర్ నిజంగా మనిషి పుట్టుక పుడితే ఆ ఆధారాలను బయటపెట్టాలి.48 గంటలు టైమిస్తున్నా ఆ వ్యవహారాన్ని బయటపెట్టాలి.లేకపోతే చీమకంటే హీనమైన బతుకు కేటీఆర్ ది అని ఊరూవాడా ప్రచారం చేస్తా.కేటీఆర్ బతుకే తుచ్ఛం.కేటీఆర్ కు దమ్ముంటే ఇద్దరి ఆస్తిపాస్తులపై విచారణకు సిద్ధమా? కాందిశీకుల భూముల వ్యవహారంలో నేను అవినీతికి పాల్పడ్డట్లు నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటా. లేనిపక్షంలో కేటీఆర్ బతుకును బజారుకీడుస్తా. డ్రగ్స్ తీసుకుని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారేమో. కేటీఆర్ ఫాల్తు రాజకీయాలు మానుకో.పక్కా ఆధారాలుంటే బయటపెట్టు. నాపై ఆధారాలను చూపకపోతే నిన్ను కరీంనగర్ లో అడుగుపెట్టనీయం.రేవంత్,కేటీఆర్ ముమ్మాటికీ దోస్తులే. అందుకే డ్రగ్స్, కాళేశ్వరం,విద్యుత్ కొనుగోళ్లు, ఈఫార్ములా సహా అన్నీ స్కాంలను అటకెక్కించారు.మీ ఇద్దరి చీకటి దోస్తీ వ్యవహారాలను త్వరలో నేనే బయటపెడతా అన్నారు.



## అసోం,బెంగాల్,పుదుచ్చేరిలో బీజేపీ కూటమి విజయంపై కరీంనగర్‌లో సంబురాలు

కరీంనగర్,మే 04(వాయిస్ టుడే): పశ్చిమ బెంగాల్,అసోం, పుదుచ్చేరిలో బీజేపీ కూటమి ఘన విజయంపై కరీంనగర్ బీజేపీ ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. సంబురాల్లో పాల్గొన్న కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కు స్వీట్లు తినిపిస్తూ జై మోదీ,జై బీజేపీ అంటూ నినాదాలు చేస్తు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీజేపీ సునామి ఈశాన్యం నుండి దక్షిణ భారతదేశం వైపుకు పయనిస్తుందని వచ్చే ఎన్నికల్లో తెలంగాణ,కర్ణాటకలో కూడా విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



## మూడు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ విజయం పట్ల తిమ్మాపూర్ మండల బిజెపి శ్రేణుల సంబరాలు

తిమ్మాపూర్,మే 04(వాయిస్ టుడే): పశ్చిమబెంగాల్,అస్సాం,పుదుచ్చేరి రాష్ట్రాలలో బిజెపి ఘన విజయం పట్ల తిమ్మాపూర్ మండల బిజెపి అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నుస్తులాపూర్ స్టేజి వద్ద సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా టపాసులు పేల్చి,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ మాట్లాడుతూ పశ్చిమబెంగాల్ , అస్సాం,పుదుచ్చేరి మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం ప్రధాని మోదీ పనితీరుకు,ప్రజలు బిజెపి పట్ల పెట్టుకున్న విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తాయన్నారు.ముఖ్యంగా పశ్చిమబెంగాల్ లో బిజెపి గెలుపు చారిత్రకమైందన్నారు.దశాబ్ద కాలంగా పశ్చిమబెంగాల్ దుర్మార్గుల చేతుల్లో బందీ అయిందని,చీకటి పాలన కొనసాగిందన్నారు.ప్రధానంగా మమత బెనర్జీ రాక్షస పాలనకు బెంగాల్ ప్రజలు చమర గీతం పాడారన్నారు.మూడు రాష్ట్రాల్లో బిజెపికి భారీ విజయాన్ని అందించిన ప్రజలందరికీ తిమ్మాపూర్ మండల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.రాష్ట కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,రామిడీ మల్లారెడ్డి,బూట్ల శ్రీనివాస్,కొయ్యడ శ్రీనివాస్,గండ్ల రాము,బోనాల మోహన్,మండల నాయకులు గడ్డం అరుణ్, ఏలకపల్లి స్వామి,బుర్ర శ్రీనివాస్ గౌడ్, కానుగంటి మధుకర్ రెడ్డి,నేరెళ్ల శ్రీనివాస్,గంధం శ్రీనివాస్, ఐల రాజశేఖర్,ప్రదీప్ రెడ్డి,సునీల్ రెడ్డి,వేల్పుల ఓదెలు,పుట్ట ఓంకార, ఈశ్వర చారి,బొడ్డు శ్రీనివాస్,సుద్దాల సతీష్,మదిశెట్టి నరేష్,మల్లేశం గౌడ్, కోరిటాల వేణు,బుడిగే మహేష్ గౌడ్, సంతోష్,గాజుల అజయ్,బొడ్డు అశోక్,రామిడి మహేందర్ రెడ్డి, పడాల అనిల్,మామిడి బాబు,రేగురి ప్రవీణ్,మల్లెంతుల అశోక్ పాల్గొన్నారు.

## పబ్లిక్ నై ప్రైవేట్‌కు సై

**తీగల వంతెనపై ప్రైవేట్ ఈవెంట్లు వాహనదారులకు ఇక్కట్లు**

**స్పందించని అధికారులు,నోరు మెదపని నాయకులు**



కరీంనగర్,మే 04 (వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణానికి తలమానికంగా నిర్మించిన తీగల వంతెన(కేబుల్ బ్రిడ్జి) నిర్మాణంలో నాణ్యత లోపంవల్ల నిర్మించిన కొద్ది కాలానికే నిర్మాణ లోపాలు బయట పడటం వల్ల బ్రిడ్జి ఒకవైపునకు ముడి వేసి మరమ్మతులు చేపట్టారు.నిర్మాణ సంస్థ జాప్యంతో సంవత్సర కాలంగా వాహనదారులు బ్రిడ్జికి ఒకవైపునుండే రాకపోకలు సాగించడం వల్ల ప్రతినిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు.మరోవైపు మరమ్మతులు పూర్తి చేసి నెల రోజులు కావస్తున్నా ఇప్పటికీ అధికారులు స్పందించకపోవడం, ప్రైవేట్ వ్యక్తులు ఇవెంట్లు చేస్తూ రోడ్డును ఆక్రమించుకున్న అడిగే నాథుడు లేదన్నట్లుగా ఉందని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా మరమ్మతులు పూర్తి చేసి బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకురావాలని వాహనదారులు కోరుతున్నారు.



## కరీంనగర్ ఆకాశవాణి కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రికి వినతి

కరీంనగర్,మే 04 (వాయిస్ టుడే): నగరంలోని ఆకాశవాణి కేంద్రాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని స్థానిక నివాసులు, కళాకారులు,రచయితలు అయిన శరత్ సాహితీ కళా స్రవంతి కరీంనగర్ అధ్యక్ష కార్యదర్శులు సబ్బని లక్ష్మీనారాయణ,సంకేపల్లి నాగేంద్ర శర్మ, శ్రీ అరబిందో సొసైటీ కరీంనగర్ సెంటర్ అధ్యక్షులు కోల అన్నారెడ్డి,ఉప్పల రామేశం,విశ్రాంత ఉపాధ్యాయులు,కవి మిత్రులు వెల్ముల జైపాల్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు వారు కరీంనగర్ ఎంపీ మరియు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నుకలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.ప్రస్తుతం కరీంనగర్ ఆకాశవాణి కేంద్రంలో ప్రోగ్రామ్ రూపకల్పన,రికార్డింగ్‌కు తగిన సదుపాయాలు లేవని,దీనివల్ల స్థానిక ప్రతిభకు అవకాశాలు తగ్గుతున్నాయని వారు పేర్కొన్నారు. వ్యవసాయాధారిత ప్రాంతమైన కరీంనగర్‌లో రైతులకు రేడియో కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. వరంగల్,ఆదిలాబాద్,కొత్తగూడెం కేంద్రాల సరసన కరీంనగర్ కేంద్రాన్ని కూడా అభివృద్ధి చేసి,హై పవర్ ట్రాన్స్‌మిషన్ సెంటర్‌గా మార్పు చేయడంతో పాటు ప్రోగ్రామ్ రూపకల్పన మరియు రికార్డింగ్ స్టూడియోలు తగిన సిబ్బందితో ఏర్పాటు చేయాలని కోరారు.ఈ చర్య ప్రాంతీయ సంస్కృతిని ప్రోత్సహించి ప్రజా ప్రసార సేవలను బలోపేతం చేస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ విషయమై తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయమై బండి సంజయ్ కుమార్ గారు తగిన చర్యలు తీసుకోవడానికి తోడ్పడగలనని సానుకూలంగా స్పందించారు.

# పిఎంజె జూవేల్లెరి షాపులోని ఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యేలు



కరీంనగర్, మే 04(వాయిస్ టుడే): నగరంలోని పి.ఎం.జె, జువెల్లరీ షాపులో నిన్న దోపిడీ జరిగిన ప్రాంతాన్ని ఆది శ్రీనివాస్,మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి, సిబ్బందిని, పోలీసులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు, బాధితులకు సరైన చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పిఎంజే జ్యువెలరీ షాపులో దుండగులు జరిపిన కాల్పుల్లో జువెల్లరీ సిబ్బంది గాయపడటం దురదృష్టకరం, ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకోవడం జరిగిందని, అవసరమైతే మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు నగరానికి తరలిస్తామని,దొంగలను ఎదిరించి పోరాడిన సిబ్బందికి మనోధైర్యం ఇవ్వడం పోయి బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన గంగుల కమలాకర్,పాడి కౌశిక్ రెడ్డిలు దీన్ని కూడా రాజకీయ కోణంలో చూస్తూ మాట్లాడుతున్నారని, పోలీస్ శాఖ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారని, దీన్ని ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు దొంగలను పట్టించడానికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం పోయి వ్యంగంగా మాట్లాడుతున్నారు. ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి డ్రక్స్ కల్చర్, పబ్బు కల్చర్,గంజాయి లాంటి వాటిపై ఈగల్ ను తీసుకువచ్చి ఉక్కు పాదం మోపారన్నారు అన్నారు.బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో వామన్ రావు దంపతులను నడిరోడ్డుపై చంపిన దిక్కులేదు,దిశాలాంటి ఎన్నో కేసులు జరిగినాయి.పిఎంజె సంఘటన కేసులో పోలీసులకు సమాచారం వచ్చిన 5 నుండి 10 నిమిషాల్లో ఘటన స్థలానికి చేరుకొని వెంటనే సి.సి ఫుటేజ్ చూసి తగిన చర్యలు చేపడుతూ,పలు పోలీసు బృందాలను నలుదిక్కుల పంపడం జరిగిందని, దుండగులను తప్పకుండా పట్టుకొని, నగలను రికవరీ చేయడం జరుగుతుంది అన్నారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పిఎంజే జ్యువెలరీ షాపులో బందిపోటు దొంగలు సొత్తును దోచుకు వెళ్లే క్రమంలో సిబ్బందిపై కాల్పులు జరపడం చాలా బాధాకరం, విచారకరం. ఇలాంటి సమయంలో పార్టీలు సంయమనంగా ఉండి బాధితులకు అండగా ఉండాల్సింది పోయి,బాధ్యతగల ప్రతిపక్ష పార్టీకి చెందిన బిఆర్ఎస్ శాసనసభ్యులు ప్రజలను ఆందోళనకు గురి చేసేలా వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పీఎంజే జ్యువెల్లరీ ఘటనలో పోలీసులకు సమాచారం వచ్చిన వెంటనే ఘటన స్థలానికి చేరుకొని ట్రేస్ చేస్తూ దొంగల కోసం గాలిస్తున్నారని, కౌశిక్ రెడ్డిది నోర, మోరా,నోటికి ఏది వస్తే అది మాట్లాడుతుండు,సిపి సమర్థవంతంగా పనిచేయడం వల్లనే క్లూస్ టీం రంగంలోకి దిగి,పోలీసు బృందాలను వివిధ రాష్ట్రాలకు పంపడం జరిగిందని,ఈ సంఘటనకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని గంగుల కమలాకర్ అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ రెండున్నర సంవత్సరాల కాలంలో లా అండ్ ఆర్డర్ ను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎలాంటి అరాచకాలు లేకుండా పాలన సాగిస్తుంది, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తూ,వారు త్వరగా కోలుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, నాయకులుగుండాటి శ్రీనివాస్ రెడ్డి,కొరివి అరుణ్ కుమార్,పులి కృష్ణ,కుంభాల రాజు కుమార్,జీడి రమేష్ పాల్గొన్నారు.



## జిల్లా పరిశ్రమల కేంద్రం నుండి సబ్సిడీ వాహనాలు పంపిణీ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే04: ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం మండలం చింతగూడ నుండి అమృత , జైనూర్ జంగం వాసి శేషికల లబ్ధిదారులకు జిల్లా పరిశ్రమల నుండి అశోక్ లెల్యాండ్ గూడ్స్ వాహనాలను పంపిణీ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ .వాహనాలకు పూజ చేశారు,యువత స్వయం ఉపాధి ద్వారా ఎదగాలని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, ఆర్టీఏ మెంబర్ దూట రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని అవినీతి పథకంగా మార్చిన డిఆర్డిఏ పిడి విజయలక్ష్మిని బదిలీ చేయాలి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్




నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే04: నిర్మల్ జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అవినీతి చట్టంగా మార్చిన ఘనత డిఆర్డిఏ పిడి విజయలక్ష్మి కి దక్కింది. ఉపాధి హామీ పథకంలో తీవ్రమైన అవినీతి చోటు చేసుకుందని గతంలో వారానికి 100 రూపాయలు వసూలు చేసినటువంటి ఉపాధి హామీ సిబ్బంది. ఈ సంవత్సరం వారానికి 300 రూపాయలు వసూలు చేస్తున్నారు. కొన్ని గ్రామాలలోఈ తంతు కొనసాగుతున్నది లక్ష్మణ్ చందా మండలంలోని పిచార, వద్యాల్ గ్రామాలలో ఈ అవినీతి బట్టబయలైంది. దీనిపై విచారణ జరిపి లిలక్ష్మణ్ చందా మండల ఏపీఓ ప్రమీలని అట్లాగే పిచార, వద్యాల్లి గ్రామపంచాయతీ లిఫీల్డ్ అసిస్టెంట్లనులి తొలగించాలని ఈ గ్రామాలలో జరిగిన పనులను తనిఖీ చేయాలని పనిచేయకుండానే పనిచేసినట్లుగా నమోదు చేసుకుంటూ రోజుకు రెండుసార్లు ఫోటోలు దిగుతూ వెళ్తున్నటువంటి వ్యవహారం ఆ గ్రామాలలో ప్రజలందరికీ తెలిసి ఉన్నది. ఉపాధిహామీ సిబ్బంది అవినీతి వలన ఈ వ్యవహారంకొనసాగుతున్నది. దీనిని వెంటనే విచారణ జరుపాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 13 తేదీ నాడు కలెక్టర్ ని ప్రత్యక్షంగా కలిసి మా సంఘము ఆధ్వర్యంలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది. దీనిపై ఎలాంటి విచారణ చేయని కలెక్టర్ బదిలీపై వెళ్లారు. బదిలీ అయిన కలెక్టర్ ప్రజల సమస్యల్ని పరిష్కరించలేదు. పట్టించుకోలేదు. ప్రస్తుత కలెక్టర్ అయిన ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి పని చేయాలని ఉపాధి హామీలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని ప్రజలను పక్కదోవ పట్టిస్తున్న ఉపాధి హామీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అవినీతికి పాల్పడినటువంటి ఉపాధి హామీ సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకొని డిఆర్డిఏ పిడి విజయలక్ష్మి గారిని వెంటనే ఈ జిల్లా నుండి బదిలీ చేయాలని తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గా మేం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతూనే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కేంద్ర బిజెపి సర్కార్ తీసుకువచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని ,ఉపాధి హామీలో రోజు కూలి రూపాయలు 800 రూపాయలు పెంచాలని సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు గడ్డపార తట్ట పారా కొనుగోలు చేసి ఇవ్వాలని బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లిదుర్గం నూతన్ కుమార్లి, జిల్లా అధ్యక్షులు లిడాకూర్ తిరుపతిలి, జిల్లా ఉపాధ్యక్షులు లిబర్కుంట గంగారంజిల్లా కార్యదర్శి తిమ్మాపురం ముత్తన్నలి నాయకులు పానుగంటి నరేష్ ,బి ప్రసాద్ ,పుట్టి సాగర్లి లు పాల్గొన్నారు.



## కాల్వ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే04: నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలం కాల్వ గ్రామ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. యజ్ఞ ఆచార్యులు నిత్యార్చన సుదర్శన యోగం హవనం బలిహరణం వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు మహిళలు చిన్న స్వామి మాలధారణ దీక్ష స్వాములు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నరసింహ స్వామి ఆలయ చైర్మన్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహస్వామి మాలధా రణ దీక్ష స్వాములు మరియు గ్రామస్తులు గుడి పూజారి పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా బీరప్ప దేవుని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

### ముఖ్య అతిథిగ హాజరు అయిన ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే04: బాసర మండలంలోని బిదరెల్లి గ్రామం లో శ్రీ బీరప్ప దేవుని ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాసర సర్పంచ్ వెంకటేష్ గౌడ్, కీర్గుల్ బి మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, బిదరెల్లి మాజీ సర్పంచ్ దిగంబర్,బాసర మాజీ సర్పంచ్ లక్ష్మణ్ రావు, ఎ ఎం సి డైరెక్టర్ సుధాకర్, మాజీ సర్పంచ్ అమృత్ పటేల్, మాజీ సర్పంచ్ మైసజీ, నందు, గంగాధర్,ప్రకాష్, రాము, లక్ష్మణ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు తదితరులు ఉన్నారు.

## గన్నవరం మండలం బీజేపీ అధ్యక్షుడు నీలం అశోక్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు



కృష్ణా జిల్లా–గన్నవరం(వాయిస్ టుడే): పశ్చిమ బెంగాల్, అసోం మరియు పుదుచ్చేరి రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ సాధించిన అఖండ విజయాలను పురస్కరించుకొని గన్నవరం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా విజయోత్సవ వేడుకలు నిర్వహించాయి. స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మండల అధ్యక్షుడు నీలం అశోక్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకల్లో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాదెండ్ల మోహన్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కానూరు శేష మాధవి, మాజీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఉంగుటూరు మండల మాజీ అధ్యక్షుడు రామకోటి, గన్నవరం మండల ఉపాధ్యక్షుడు పోలవరపు అనిల్ కుమార్, సీనియర్ నాయకులు మేడూరి శేషుబాబు, పాము సిద్దు, దాసరి రాజేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. పార్టీ సాధించిన ఘనవిజయం పట్ల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. "భారత్ మాతాకీ జై" అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో గాంధీ సెంటర్ ప్రాంతం మార్మోగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని తమ సంఘీభావం ప్రకటించారు.



## ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలం లోని దావన్ పల్లి వయా భూపతి పూర్ బస్సు సౌకర్యం లేక కట్క పూర్,తాట్లవాయి కైరిగూడెం వస్తాపూర్ లింగాపూర్ ధర్మాజిపేట్ అల్యానాయక్ తండా గ్రామ ప్రజల ఇబ్బందిని స్థానిక జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా ఆ గ్రామాల సర్పంచ్ లతో డిపో కు వచ్చి మేనేజర్ ను కలిసి తక్షణమే బస్సు వేయించి చివరి గ్రామం వరకు బస్సు వచ్చేలా చేసిన ప్రజలకు అందుబాటులో ఆర్టీసీ బస్సును తీసుకొచ్చిన సంజయ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల వెంట ఉండి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించే గొప్ప నాయకుడు ఎమ్మెల్యే అని కొనియాడారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మాలవత్ ప్రసాద్,గంగారెడ్డి,ఆకుల మల్లయ్య,సంతోష్ నాయక్, కాయితి సంజీవ్ మోహన్ పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ను మర్యాద పూర్వకంగా కలిసిన నిర్మల్ సబ్ డివిజన్ నూతన డీఎస్పీ పి.శ్రీనివాస్



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే04: నిర్మల్ సబ్ డివిజన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ పి.శ్రీనివాస్ ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో,జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ,నూతన డీఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేసి, విధుల్లో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. అలాగే నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా స్పందించాలని తెలిపారు.

## చనిపోయిన హోం గార్డు కుటుంబానికి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,ఐపీఎస్ చేతుల మీదుగా ముప్పై లక్షల ఆర్థిక సహాయం అందజేత



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే04: నిర్మల్ జిల్లాలోని బాసర పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న వెంకట రమణ అనే హోం గార్డు కొన్ని రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందారు.ఈ సందర్భంగా యాక్సిడెంటల్ బెనిఫిట్ స్కీమ్ కింద మృతుడి కుటుంబానికి రూ.30 లక్షల చెక్కును జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్, తన చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది సంక్షేమం పట్ల ప్రభుత్వం మరియు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. మృతుడి కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం కొంతమేరకు ఆదరణగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలుపు పట్ల నిర్మల్‌లో సంబరాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 04: ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో భాగంగా పశ్చిమబెంగాల్, పుదుచ్చేరి, అస్సాం రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించడంతో నిర్మల్ జిల్లా కేంద్రంలోని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి నివాసంలో పార్టీ శ్రేణులు నాయకులు సోమవారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ మాట్లాడుతూ బీజేపీపై ప్రజలకు ఉన్న నమ్మకం మరోసారి నిరూపితమైందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై ప్రజల విశ్వాసం స్పష్టంగా బయటపడిందని హర్షం వ్యక్తం చేశారు. బెంగాల్, తమిళనాడులో హిందూ సనాతన ధర్మాన్ని అవహేళనగా మాట్లాడిన ముఖ్యమంత్రులను అక్కడి ప్రజలు గద్దె దించారని అన్నారు. అన్ని పార్టీలు ఏకమైన బీజేపీ విజయాన్ని ఆపలేకపోయారని ఎద్దేవా చేశారు. కేరళ రాష్ట్రంలో బీజేపీకి ఓటు బ్యాంకు పెరిగిందని తెలిపారు. నెక్స్ట్ టార్గెట్ తెలంగాణ రాష్ట్రమని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేసేందుకు ఈనెల 10న రాష్ట్రానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్నారని అన్నారు. ఈ విజయాలు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెడిసెమ్మ రాజు, ముత్యం రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు సాదాం అరవింద్, శ్రీరామోజు నరేష్, గంజి రాజు, కూన శశాంక్, జింక సూరి, ఖమ్మం సురేందర్, సూరజ్ నాయక్, ముత్యం, బీజేపీ నాయకులు అనిల్, వెంకటేష్,రాము తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ డివిజన్ కేంద్రంలో ప్రజావాణి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే04: నిర్మల్ జిల్లా నిర్మల్ ఆర్డిఓ రత్న కళ్యాణి ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు సౌలభ్యంగా ఉండేందుకు డివిజన్ స్థాయిలో ఫిర్యాదులు స్వీకరిస్తామని ఆమె తెలిపారు. ముఖ్యంగా భూమి ఆస్తులకు సంబంధించిన వినతులు వచ్చాయని పేర్కొన్నారు సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రభాకర్ రాజు ఆర్ ఐ లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముదిగొండలో ఘనంగా 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' రైతు వారోత్సవాలు

## భూసార పరీక్షలు, ఆధునిక సేద్యంపై రైతులకు అవగాహన




ముదిగొండ మండలం మే 4 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని అన్ని రైతువేదికల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "ప్రజా పాలన –– ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాలను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిగొండ రైతువేదికలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సదస్సులో మండల వ్యవసాయ అధికారి (మీరూ) సరిత, వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు ఏఈఓలు (రూజూం) పాల్గొని రైతులకు కీలక సూచనలు చేశారు.

**శాస్త్రవేత్తల సూచనలు**

**– రైతు ముంగిట శాస్త్రవేత్త కార్యక్రమం**

ఈ కార్యక్రమంలో భాగంగా "రైతు ముంగిట శాస్త్రవేత్త" ప్రోగ్రాం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న శాస్త్రవేత్తలు డా. లక్ష్మణ్ మరియు డా. నాగ సాహితీ మాట్లాడుతూ, వివిధ రకాల పంటల యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణ మరియు మేలు రకమైన వంగడాల ఎంపిక గురించి రైతులకు సవివరంగా వివరించారు.

ప్రధానాంశాలు

1. భూసార పరీక్షలు: నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి భూసార పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని, పరీక్ష అనంతరం ఇచ్చే సాయిల్ హెల్త్ కార్డులోని లవణాల ఆధారంగానే ఎరువులు వాడాలని సూచించారు. రైతులందరితో సాయిల్ హెల్త్ ఓత్ (నేల ఆరోగ్య ప్రతిజ్ఞ) చేయించారు.

2. నానో యూరియా ɒ ద్రవ ఎరువులు: సంప్రదాయ ఎరువులకు బదులుగా పర్యావరణహితమైన నానో యూరియా మరియు ద్రవ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలని, వీటి ద్వారా పెట్టుబడి తగ్గి దిగుబడి పెరుగుతుందని వివరించారు.

3. సమగ్ర పోషక యాజమాన్యం: సమతుల్య ఎరువుల వినియోగం, పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత మరియు జాతీయ సహజ వ్యవసాయ మిషన్ పథకం కింద లభించే ప్రోత్సాహకాల గురించి అవగాహన కల్పించారు.

4. వస్త్రధారణ ɒ సాగు పద్ధతులు: ప్రస్తుతం మార్కెట్లో వినియోగదారులు ఆసక్తి చూపుతున్న వరి రకాల సాగును చేపట్టాలని కోరారు. అలాగే, వేసవి దుక్కులు దున్నుకోవడం ద్వారా భూమిలోని పురుగులను నివారించవచ్చని, పంట వ్యర్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్చవద్దని ఎం.ఏ.ఓ సరిత గారు హెచ్చరించారు.

5. హెచ్.టి పత్తి నివారణ: చట్టరీత్యా నిషేధించబడిన మరియు పర్యావరణానికి హానికరమైన హెచ్.టి (ఖ) పత్తిని రైతులు సాగు చేయవద్దని స్పష్టం చేశారు.

గ్రామాల్లో ఎరువుల పంపిణీ మరియు నాణ్యతను పర్యవేక్షించడానికి ప్రతి గ్రామంలో నిఘా సమితులను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, వివిధ క్లస్టర్ల ఏఈఓలు, మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**